APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 03- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 351 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



శ్రీవారిని దర్శించుకున్న నితిన్ గడ్కరీ

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## స్పోర్ట్స్ పాలసీ

# పెడదోవ వదిలి ఆటల యావ!



- క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి
- స్పోర్ట్స్ పాలసీతో ప్రపంచంతో పోటీ పడాలి
- చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి
- యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ ఆవిష్కరించిన సీఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతున్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని, అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంతరెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని, యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని

మిగతా 2వ పేజీలో..




## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

2 లో..

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సీఎం రేవంత్



# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి
- కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం,బీజేపీపై బట్టకాల్చిమీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం,

మిగతా 2వ పేజీలో..

## రేవణ్ణకు జీవిత ఖైదు

- పదిలక్షల పరిహారం కూడా చెల్లించాలని ఆదేశం
- ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

2 లో..



## కొండా సురేఖ.. షాక్

- పరువునష్టం దావాలో క్రిమినల్ కేసు నమోదుకు నాంపల్లి కోర్టు ఆదేశం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సురేఖ అనుచిత వ్యాఖ్యల ఫలితం

2 లో..



# ఇది రిజిస్ట్రేషన్ ఆఫీసా అని అనిపించేలా!

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ భవనాలు
- గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతోపాటు కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డిఎస్ లోకేశ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి

మిగతా 2వ పేజీలో..

# లోకేశ్‌కు అవగాహన లేక

- బనకచర్లపై ఏపీ మంత్రి మాటలు అర్ధరహితమని విమర్శలు
- మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తేలుస్తారు
- కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు



**కొల్లాపూర్- నీలగిరివార్త :** బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ.. ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేద

మిగతా 2వ పేజీలో..



## పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

- ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే
- ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు
- కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ

2 లో..

# 46,85,838 మంది రైతులు సుఖీభవ

- అన్నదాత సుఖీభవ కింద రూ.2,343 కోట్ల నిధులు వెచ్చింపు
- అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం
- పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు



**ఒంగోలు- నీలగిరివార్త :** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5వేల చొప్పున జమచేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2వేల చొప్పున రూ.832కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7వేల జమ చేశాం. ఈ విడతలో రైతులకు

మిగతా 2వ పేజీలో..

# కెసిఆర్ పక్కా దోషి

- కాళేశ్వరం కమిషన్ విచారణలో అదే తేలింది
- సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్
- అందుకు మూల్యం చెల్లించక తప్పదు: పిసిసి చీఫ్



**సంగారెడ్డి- నీలగిరివార్త :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే

మిగతా 2వ పేజీలో..



## అర్హులైన కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు

- రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ
- సన్నబియ్యంతో ఖజానాపై రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారం
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేది లేదు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

2 లో..

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

**కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం**



**హైదరాబాద్- నీలగిరివార్త :** మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది.

# అత్యాచారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

- పదిలక్షల పరిహారం కూడా చెల్లించాలని ఆదేశం
- ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు



**బెంగళూరు- నీలగిరివార్త :** ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. దీంతో పాటు రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతి నిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితు రాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచా రణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవ ణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరు మున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హెనరసీపుర ఠాణాలో రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్ని గడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యా చార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది.

# యూరియాపై తప్పుడు లెక్కలు

**కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ**



**హైదరాబాద్- నీలగిరివార్త :** పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్‌లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థి తులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అను ప్రియ పటేల్‌కి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**తిరుమల :** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.

# అర్హులకు కొత్త రేషన్ కార్డులు

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**

**పెద్దపల్లి- నీలగిరివార్త :** మంథని నియోజకవర్గంలో అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్య ప్రకటనలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి నాంది పలికింది. ప్రతి అర్హ కుటుంబం సకాలంలో సన్న బియ్యం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సన్న బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల సుమారు రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందని తెలిపారు.

# దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్ర మేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయ డమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలి పారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇంది రాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004 లోనే రాహుల్‌గాంధీ కేంద్రమంత్రి అయ్యే వారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వి నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి..

సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తు న్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తు న్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వే షన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వే షన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్ర మేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు.

# ఇది రిజిస్ట్రేషన్ ఆఫీసా అని అనిపించేలా!

మొదటిపేజీ తరువాయి..

సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజ లకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పున ర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పున ర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తు తం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలిన వన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 రిజిస్ట్రార్ కార్యాలయాలకు రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు మూడు చోట్ల, మేడ్చల్ జిల్లాలో 12కు మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొ రేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మొద టగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలి లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని, ఒక రోల్ మోడల్‌గా ఉం టుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఈ బిల్డిం గ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# 46,85,838 మంది రైతులు సుఖీభవ

మొదటిపేజీ తరువాయి..

రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారం భించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజక వర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తు న్నాం. దర్శి మండలంలో 10,972 మందిరైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని వివరించారు.

# పెడదోవ వదిలి ఆటల యావ!

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తు న్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడ ల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాం తంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడి యంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు. మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నా యని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు. చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

# లోకేశ్‌కు అవగాహన లేక

మొదటిపేజీ తరువాయి..

న్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడద న్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగు లు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకో వచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం అన్నారు.

# కెసిఆర్ పక్కా దోషి

మొదటిపేజీ తరువాయి..

చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహ జం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అం దరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేత గానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైం దని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## ప్రభుత్వ సంక్షేమం పేదల పాలిట వరం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల పాలిట వరంగా మారాయని అడవిల అగ్రహారం మాజీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మై చర్ల నానాజీ అన్నారు. శనివారం అడవిల అగ్రహారంలో స్ఫోజ్ పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. నేడు రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా ప్రభుత్వం నిలబడుతుందన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంతమంది ఎన్ని దుష్టశక్తులు తయారైన కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదన్నారు. ఈనూతన స్పౌజ్ పెన్సన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది కార్యదర్శి పాల్గొన్నారు.



## శిధిలావస్థలో విద్యాలయం స్పందించని యంత్రాంగం
### ఆ గమ్య గోచారం విద్యార్థుల భవితవ్యం

**అరకులోయ నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సరస్వతి నిలయాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల భవితవ్యం ఆగమ్య గోచారంగా తయారయింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని ఇరగాయి పంచాయతీ కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేశారు. గ్రామంలో సుమారు 20 మంది విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు పాఠశాలకు వెళుతున్నారు. అంతవరకు బాగానే ఉంది. పాఠశాల భవనం కాస్త శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం నిర్మించకపోవడంతో శిథిలావస్థ భవనంలో విద్యార్థులు క్షణక్షణం భయం భయంగా విద్యాభ్యాసం చేస్తున్నారు. ఏమాత్రం వర్షం పడిన ఆ భవనంలో కూర్చోలేకపోతున్నారని. భవనం పెచ్చులూడి పడిపోతుందని ఆ భవనంలో విద్యాబోధన చేయలేక చెట్ల కింద ఇంటి వరండాలలో విద్యాబోధన కొనసాగిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పాఠశాల భవనం నిర్మించాలని గ్రామస్తులు జిల్లా అధికారులకు శనివారం లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల భవనం నిర్మించి తమ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర 15000 అమలు చేయాలి
### సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల గోవింద్ డిమాండ్

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన ప్రకారం రాష్ట్రంలో ఆటో మోటారు వాహన ల డ్రైవర్లకు వాహన మిత్ర 15000 అమలు చేయాలని వాహన మిత్ర పథకం అమలుకు పెట్టినటువంటి షరతులను తొలగించాలని . ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల గోవింద్ ప్రభుత్వ డిమాండ్ చేశారు.శనివారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో పట్టణం లో కార్మికులు ర్యాలీ నిర్వహించి ఆర్ డి వో కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా గోవి%శీ%ద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆటో, మోటార్ డ్రైవర్ల సంక్షేమం కోసం వాహన మిత్ర అమ్ములు తోపాటు కార్మిక సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి సంవత్సర కాలం దాటిపోయిన ఈరోజు వరకు కూడా కూటమి ప్రభుత్వం ఆటో, మోటార్ రంగ కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం చూస్తే వాడ దాటకముందు వాడ మల్లన్న వాడ దాటినాక బోడి మల్లన్న అన్నట్టుగా చంద్రబాబు ప్రభుత్వం నడుస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్ 10.000 రూపాయలు వేస్తున్నట్టు కొంతమంది మంత్రులు ప్రకటించడం జరిగిందని మరి ఎన్నికల ముందు 15 వేల రూపాయలు అమలు చేస్తామని చెప్పి న కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని పున పరిశీలించాలని కోరారు. ఇప్పటికే పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువులు ధరలు జిల్లా హద్దులు, పిల్లల చదువులు ఫీజులు విపరీతంగా పెరగడంతో చాలీచాలని ఆదాయంతో బ్రతుకుతున్న ఆటో డ్రైవర్లు జీవనం సాగించడమే తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నారు అన్నారు మరొకవైపున మూలుగే నక్క పైన తాటి పండు పడ్డట్టు జీవో. 21,31 జారీ చేసి న ప్రభుత్వం పోలీస్ ఆర్టీవో డిపార్ట్మెంట్లు ద్వారా హద్దు అదుపు లేకుండా డ్రైవర్ల పైన అక్రమ కేసులు రాస్తూ వాహనాలను సీజ్ చేయడం అత్యధికంగా ఫైన్లు విధించడం వల్ల ఆటో డ్రైవర్లు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మోటార్ రంగ కార్మికుల సంక్షేమం కోసం ఈఎస్ఐ పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పిస్తూ కార్మిక సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ,ఏఐటీయూసీ నాయకులు వాయి బోయిన శేఖర్, ఆటో ఉపాధ్యక్షులు పెద్దిరెడ్ల నాగేశ్వరరావు, కార్మికులు బంగారు రాజు, అప్పలరాజు, అబ్బి నాయుడు, పాల్గొన్నారు.




## జి కొత్త పల్లి సచివాలయంలో స్వామిత్వ పై సమావేశం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని జి కొత్తపల్లి గ్రామ పంచాయతి సచివాలయంలో స్వామిత్వ పై గ్రామసభ నిర్వహించారు. గ్రామములో వున్న అన్నీ ఇల్లు సర్వే చేసి యాజమాన్యం హక్కు పత్రాలు జారీ చేస్తారని కార్యదర్శి గోపి తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు వివరములు ప్రజలకు వివరించారు. సర్వే కార్యక్రమానికి ప్రజలు అందరూ సహాహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో సర్వేయర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వీఆర్వో గౌరీ కి ఘన సత్కారం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చిడికాడ మండలం జైతవరం గ్రామంలోఇటీవల బదిలీలపై వెళ్లిన ఉద్యోగస్తులకు సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ పెద్దలు, సన్మానం చేశారు. ఆరోజు హాజరు కాలేక పోయినా వీఆర్వో శని వారం ప్రత్యేకంగా సన్మాన కార్య క్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన గౌరీ శంకర్ అదే గ్రామంలో వీఆర్వో గా ఇతర నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ ను సచి వాలయ సిబ్బంది సత్కరించి సిల్డ్ అందించారు. ఆయన వీఆర్వోగా విధుల్లో చేరక మునుపు ఒక ప్రముఖ దినపత్రికలో పాత్రికేయునిగా మండలానికి సేవలు పాత్రికేయునిగా సేవలు అందించడమే కాకుండా వీఆర్వోగా సొంత గ్రామానికి చేసిన సేవలు గుర్తుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎస్. త్రినాథ్, పశు సంవర్ధక సహాయకులు మోర్తా శ్రీనివాసరావు హార్టికల్చర్ అసిస్టెంట్ ఏ రమణబాబు పాల్గొన్నారు.



## చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయండి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచింగిపుట్టు మండలం (సిఐటియు) మండల కార్యదర్శి , కె శంకర్ రావు అధ్వరంలో, స్థానిక విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు మాట్లాడుతూ, ఈ నెల 07 న విద్యుత్ కార్మికుల సమస్యల పై చలో విజయవాడ కార్యక్రమం నిర్వహణకు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పై ముద్రించిన పోస్టర్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు, అనంతరం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, 2022 పి ఆర్ సి ఏరి ఇయర్స్ జీతాలు వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలి, బేసిక్ పేరు. 46000 ఇవ్వాలి, కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ , అన్లిమిటెడ్ హెల్త్ కార్డులు ఇవ్వాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల ఇవ్వాలి, బిల్లు కలెక్టరు స్టోర్ హామలీలు మీటర్ రీడర్లు ఎస్ పి ఎం లకు కనీస వేతనం ఇవ్వాలని, ఫీస్ రేట్ రద్దు చేయాలి.కంప్యూటర్ ఆపరేటర్లకు టెక్నికల్ అసిస్టెంట్లకు ఐస్కిల్డ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, చలో విజయవాడ కార్యక్రమానికి ప్రతి కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరుతూ.ఈ కార్యక్రమానికి లక్ష్మీపురం సర్పంచ్, కె త్రినాధ్ ,విద్యుత్ కార్మికుల నాయకులు, ఆర్ సునీల్, కె సత్తిబాబు, టీ ఈశ్వరరావు పాల్గొన్నారు.



## “అల్లూరి” అన్నదాతలకు రూ.101 కోట్లకు పైగా అన్నదాత సాయం
### పిఎం కిసాన్ , అన్నదాత సుఖీభవ ఆర్థిక సాయం విడుదల చేసిన కలెక్టర్ దినేష్ కుమార్, గిడ్డి ఈశ్వరి

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అన్నదాతలకు కూటమి ప్రభుత్వం రూ. 101 కోటి 80 లక్షల ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేసింది. సీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ,జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జనసేన అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య , పాడేరు ఐటిడిఏ లో సంయుక్తంగా విడుదల చేశారు. దీనికి సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్న సంకల్పంతో ఎన్నికల సమయంలో రైతులకు అందిస్తామన్న రూ. 20 వేల సాయం తొలి విడత రూ. 5000 ఈరోజు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 19వ విడత ఆర్థిక సాయాన్ని పీఎం కిసాన్ నిధుల కింద విడుదల చేసినట్లు ఆమె వెల్లడించారు.విడతలవారీగా మిగిలిన సాయాన్ని కూడా పీఎం కిసాన్ విడుదల చేసే సమయాల్లోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ కింద నిధులను విడుదల చేస్తుందని ప్రకటించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద పాడేరు నియోజకవర్గానికి రూ. 33 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవతో పాటు రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. కాఫీ రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అరకు కాఫీకి ఒక బ్రాండ్ క్రియేట్ చేసిన చంద్రబాబునాయుడు జిసిసికి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నారన్నారు. అనకాపల్లిలో ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం ఉందని ఆమె అన్నారు.



## కూలిన బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి-సిపిఎం

**దేవరాపల్లి/చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

కూలిన బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని దేవరాపల్లి లో ఆర్ టి సి కాంప్లెక్స్ ఆవరణలో ప్రయానికులు నిరసన తెలిపారు, వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మాట్లాడుతూ కోత్తవలస విశాఖపట్నం వెళ్ళే మార్గం మధ్యలో ఉగ్గిన వలస, క్రిష్ణా రాయుడుపేట, సమీపంలోగల బ్రిడ్జి కుంగి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అగ్రహారం వ్యక్తం చేశారు ప్రతి పావు గంటకు 12డి బస్సులు దేవరాపల్లికి రాకపోకలు జరిగెవని తెలిపారు. ప్రస్తుతం ఆర్ టి సి యాజమాన్యం హెయిర్ బస్సులు బ్రిడ్జి కూలిన ప్రాంతం నుండి విశాఖ వరకు తిప్పుతూ గవర్నమెంట్ ఆర్ టి సి బస్సులు వయా కోటపాడు మీదుగా విశాఖ పట్నం తిప్పుతున్నారని తెలిపారు, దీని వలన,పెందుర్తి ఇటువైపు నుండి కోత్తవలస వెళ్ళి వచ్చే ప్రయానికులు,బ్రిడ్జి ఆటువైపు నుండి పోతనవలస ఉగ్గినవలస కోరువాడ లంక వానిపాలెం తోపాటు వేపాడ మండలం, కె ఆర్ పెట, కోమ్మిపల్లి ముసిరాం, తోపాటు కోత్తవలస మండలానికి చేందిన అనేక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు, రోజు వేలాది వాహనాలు వచ్చి పోయే ప్రదాన రహదారి పై బ్రిడ్జి కూలి పోతే ప్రభుత్వ ఇంత నిర్లక్షం చేయడం దారుమన్నారు, ప్రజలు సమస్యలు పట్ల ప్రభుత్వ ఎంత బాధ్యతగా ఉందోదీనిని చూస్తే అర్ధమవుతుంది తెలిపారు, రోజు వచ్చి పోయే ప్రయాణికులు ప్రజలు ఉద్యోగులు ఉపాద్యాయులు విద్యార్దిని విద్యార్థులు అసహనానికి గురి ఆవుతున్నారని వెంటనే బ్రిడ్జి పనులు చేపాట్టి ప్రజలు కష్టాలను తీర్చాలని వెంకన్న డిమాండ్ చేసారు.



## పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన భవనం ప్రారంభం

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్, కాకినాడ వారు గత 12 సంవత్సరాలుగా 400 పైగా సభ్యుల సహకారంతో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. గత సంవత్సరం మాకు యం.పి.పి.ఎస్. కెందుగూడ పాఠశాల భవనం కోసం పేపర్లో పడ్డ వార్త చూసి, ఈ టీం తరుపున ఏదోకటి చెయ్యాలని అనుకున్నాము. వెంటనే మా టీం పాఠశాలను తనిఖీ చేసి, వెంటనే ఒక 50 వేలతో ఏదోకటి చెయ్యాలని అనుకుంటున్నాము. కాకపోతే మేము అంచనా వేసాక, మేము అనుకున్న నిధులు ఏమాత్రం సరిపోవు అని తెలియడంతో నిధులు సేకరించడం మొదలు పెట్టాము. మా క్యాంపెయిన్ చూసి వెంటనే స్పందించిన కాకినాడ వాస్తవ్యులు శ్రీ. చాగంటి వెంకట గారు, వారి అమ్మ గారి పేరు మీద వెంటనే రూ. 1,50,000, కడప వాస్తవ్యులు శ్రీ. కేతవరపు రవికిషోర్ గారు రూ. 25,000, హైదరాబాద్ వాస్తవ్యులు కీ. శే. మద్దిరాల అగస్టిన్ గారి పేరు మీద రూ.10,000 వారి కుటుంబ సభ్యులు, చివరగా పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు తరుపున రూ. 50,000 మొత్తంగా కలిపి రూ. 2,35,000ల నిధుల సహకారంతో మన యం.పి.పి. యస్., కెందుగూడ, కుమడ పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆ.ప్ర.లో పాఠశాల భవనం నిర్మించడం జరిగింది. దీనికి మొదటి నుంచి పూర్తి సహకరించిన అందించిన శ్రీ. చాగంటి వెంకట రాజు గారికి, శ్రీ. కేతవరపు రవికిషోర్ గారికి, శ్రీమతి, మద్దిరాల స్వాతి గారికి, పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి. గ్లోరి గారికి, పాఠశాల విద్యా వాలంటీర్ శ్రీ. నవీన్ గారికి మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు,.విద్యార్థులు ప్రయోజకులు అవ్వాలని, విద్యార్థులు ఉన్నత శి ఖరాలు చేరాలని, పాఠ శాల భవన నిర్మాణం నకు సహకరించిన గ్రామస్తులు లకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేసి పాఠ శాల భవనం రిబ్బన్ కత్తరించి ప్రారంభోత్సవం %వీజూ% కృష్ణ మూర్తి చేశారు,ఈ కార్యక్రమం లోఉపాధ్యాయులు కే. గొర్లి అనిత సిహంద్రీ, సి ర్ పి లు సురేష్, సూర్య, అనిల్, గౌరీ, హరి, భాస్కర్.. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# అక్రమాలను దాచలేము !

ఎదురు దాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితే రాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నం లో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది.ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొన్నెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# ఈ సృష్టిలో విలువైనది స్నేహం మాత్రమే

చిరునవ్వులు చిందించే స్నేహ బంధం జ్ఞాపకాలతో నిండిన అనుబంధం కష్ట సుఖాలలో తోడుండే స్నేహం అదే నిజమయిన స్నేహ బంధం స్నేహం ఒక విలువైన బహుమానం అది పొందిన వారికి మాత్రమే తెలుస్తుంది ఈ జిందగీలో ఆస్తులు లేని వాడు పేద వాడు కాదు ఫ్రెండ్స్ లేని వాడు పేద వాడు ప్రాణానికి ప్రాణం అయ్యి ఉండి ప్రాణం తీసే ప్రేమ కన్నా మన కోసం ప్రాణ మిచ్చే స్నేహ బంధం ఎంతో మిన్న నేను నీ ప్రాణ స్నేహితుడు కాక పోవచ్చు కానీ నా ప్రాణం ఉన్నంత వరకు నీకు మంచి నేస్త మయి ఉంటాను ఇలా స్నేహితుల గూర్చి వేలాది పాటలు కవితలు గొప్ప వ్యక్తులు రాశారు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంను ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. ఈ రోజున మిత్రులు తమ స్నేహితులపై ఉన్న తమ ప్రేమను వ్యక్తపరచి తమ స్నేహితులతో గడుపు తారు. ఈ సందర్భంగా పువ్వులు, కార్డులు, మణికట్టు బ్యాండ్లు వంటి ఫ్రెండ్షిప్ డే బహుమతులు ఇచ్చిపుచ్చు కుం టారు, అంతర్జాతీయ స్నేహితుల దినో త్స వం స్నేహానికి చిహ్నంగా స్నేహి తునికి ఫ్రెండ్‌షిప్ బ్యాండులు కడతారు 1935లో యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ ఆగస్టు మొదటి ఆదివారాన్ని జాతీయ స్నేహితుల రోజుగా ప్రకటించింది. అప్పటి నుండి జాతీయ స్నేహితుల దినోత్సవం ప్రతీ ఏటా వేడుకగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఇతర దేశాలు స్నేహి తులకు ఒక రోజు అంకితమిచ్చే సంప్రదా యాన్ని స్వీకరించాయి. 1997 లో యునైటెడ్ నేషన్స్ "స్నేహం" యొక్క ప్రపంచ అంబాసిడర్ "విన్నీ ది ఫూః". నేడు స్నేహితుల దినోత్సవాన్నిఅనేక దేశాలు ఉత్సాహ వంతంగా జరుపు కుంటు న్నాయి. అమెరికాలో ప్రపంచ ఫ్రెండ్షిప్ డే మసాచుసెట్స్, ఓహియో,, అప్పుడప్పుడు న్యూ హాంప్షైర్ యొక్క పాకెట్స్ యునైటెడ్ స్టేట్స్ లో జూన్ 30 న ఒక జరుపుకుంటారు. అర్జెంటీనా అర్జెంటీనా లో, ఫ్రెండ్షిప్ స్నేహపూర్వక సప్రస్తుత, పురాతన స్నేహితులను పలకరించ టానికి మన్నించడం జరుగుతుంది. బ్రెజిల్ స్నేహితుల డేను ఏప్రిల్ 18 న జరుపు కుంటారు. పరాగ్వేపరాగ్వేలో జూలై 30 న జరుపుతారు2009 నుంచి, పెరూలో జూలై .22 న జరుపుతారు నిజమైన స్నేహం గుర్తించి వాలెంటైన్స్ డే నుండి సంబరం భేదం ఉంది ఒక్కో దేశం లో ఒక్కో రకంగా జరుపుకుంటారు ఈ రోజుల్లో స్నేహం ముసుగులో మోసాలు చేస్తున్నారు స్నేహం చేసి వారిని హత హత మార్చడం దారుణాలకు పాల్పడుతూ వున్నారు కుల మతాలకు అతీతంగా స్నేహం ఉండాలి మన బాధలు వినడానికి ఒక్క మిత్రుడు ఉన్నా ఫర్వాలేదు స్నేహానికి కొత్త అర్థం చెపుదాం స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అని చాటుదాం ఈ రోజు అయినా చిన్న నాటి నుండి ఇప్పటి వరకు ఉన్న ఫ్రెండ్స్ ను పలకరిద్దాం వారితో చిన్న నాటి కబుర్లు చెప్పుదాం




# మోడీ స్వదేశీ వస్తు నినాదం

## ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి

## ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు





**వారణాసి,ఆగస్ట్2(నీలగిరి వార్త):**

భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూదిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

## వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

**వారణాసి,ఆగస్ట్2(నీలగిరి వార్త):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తన ఓటు గల్లంతయ్యిందన్న తేజస్వీ

**పాట్నా,ఆగస్ట్2(నీలగిరి వార్త):**

బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి.

# బేటి బచావో - భేటీ పడావో అవగాహన కార్యక్రమం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలలోని గోవాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోలీస్ శాఖ చోడవరం మరియు వన్ స్టాప్ సెంటర్ – మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో – బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, భేటీ బచావో భేటీ పడవో ప్రాముఖ్యత గురించి, సఖి వన్ స్టాప్ సెంటరు ద్వారా కలిపించే సహాయ సహకారాలు తెలియజేశారు. జిల్లా బాలల సంరక్షణ యూనిట్ అందించే సేవలు గురించి మరియు స్పెషల్ ఐస్ అడాప్షన్ ఏజెన్సీ ( శిశు గృహ) ద్వారా అందించే సేవలు, అన్ వాంటెడ్ చైల్డ్ గురించి టీనేజ్ ప్రెగ్నెన్సీ ల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన, పోక్సో, పోస్ట్ చట్టం గురించి ఆడపిల్లల రక్షణ, సంరక్షణ గురించి, సైబర్ సెక్యూరిటీ గురించి తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి ఆవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారిని ఎన్ సూర్యలక్ష్మి, మేరీ సువార్త జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ కె. యం. వి. మంజుల వాణి, సీఐ మీ అప్పలరాజు, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, వన్ స్టాప్ సెంటరు , రమేష్ డిసిపీఓ సునీత రాణి, పారా లీగల్, సరస్వతి (కేసు వర్కరు), గ్రామ పెద్దలు, స్కూల్ కమిటీ చైర్మన్, ఇంచార్జ్ హెచ్ఎం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి యోగా ఆన్లైన్ పోటీల్లో చోడవరం విద్యార్థుల ప్రతిభ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

తమిళనాడు రాష్ట్రం బెంగళూరు శివ జ్యోతి యోగ కేంద్రా ఆధ్వర్యంలో జూలై 28, 29, 30 న నిర్వహించిన జాతీయస్థాయి యోగా ఆన్లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు పలు పతకాలు సాధించారని యోగ గురువు పుల్లేటి సతీష్ శని వారం మీడియా కు తెలియజేశారు. పతంజలి కేంద్రం లో యోగ విద్యను అభ్యసిస్తున్న 8 సంవత్సరాల లోపు విభాగంలో బి. సిసిరా మొదటి స్థానం, ఓ. వాణిశ్రీ రెండవ స్థానం, గీతాశ్రీ మూడో స్థానం, డి ఈశ్వర్ చంద్ర నాలుగో స్థానం పొందారు. 8 నుండి 12 సంవత్సరాల విభాగంలో ఓ. వర్షిని మొదటి స్థానం, జి. దీక్షిత రెండవ స్థానం, వి. ప్రియంషి మూడవ స్థానం, 12 నుండి 15 సంవత్సరాల విభాగంలో ఓ.శ్యాంప్రసాద్ యాదవ్ మొదటి స్థానం, జి.వర్షిని రెండు స్థానం, 15 నుండి 20 సంవత్సరాల విభాగంలో ఎం. శ్రీహిత మొదటి స్థానం, 20 నుండి 25 సంవత్సరాల విభాగంలో డి. జస్వంత్ కుమార్ మొదటి స్థానం, కె.రేష్మీ రెండో స్థానం, 32 నుంచి 45 సంవత్సరాల విభాగంలో కె. సంతోష్ కుమార్ మొదటి స్థానం, కె. లక్ష్మి రెండవ స్థానం సాధించారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. వీరిని యోగ కేంద్ర సభ్యులు చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు.



# బానయ్య కోనేరు వద్ద తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలి

## అంటు వ్యాధులు నుండి ప్రజారోగ్యాన్ని కాపాడాలి-సి.పి.ఐ .డిమాండ్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మేజర్ పంచాయతీలో బి.ఎన్. రోడ్ లో గల బానయ్య కోనేరు వద్ద తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టి, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు పంచాయితీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి చోడవరం లో గల అపారిశుధ్య ప్రదేశాలను శనివారం పర్యవేక్షించారు. బానయ్యకోనేరు ప్రాంతంలో కాలువల్లో చెత్త పేరుకుపోవడం వలన, మురికి నీరు బయటకు వెళ్లకుండా నీరు నిలవ ఉండిపోవడంతో, ... దుర్గంధం వ్యాపించి అక్కడ నివసిస్తున్న నిర్వాసితులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. మురికి నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండటంతో అంటువ్యాధులు కలిగించే దోమలు, వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుండడంతో టైఫాయిడ్, విష జ్వరాలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయిన్నారు. బ్లీచింగ్, ఫినాయిల్ వంటివి వీధిల్లోను, అపారిశుధ్య ప్రాంతాల్లోను జల్లకుండా, రికార్డుల్లో పబ్లిక్ శానిటేషన్ లెక్కల్లో అంకెలు తారుమారు చేస్తూ ప్రజల్ని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. రోజులు సంవత్సరాలు గడుస్తున్నను, చోడవరం మేజర్ పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికే పరిమితం అవుతున్నారు తప్ప, పంచాయతీ లో గల పారిశుధ్యం పనులు పై పర్యవేక్షణ చేయడం లేదని తెలిపారు. ప్రజల యొక్క ఆరోగ్య సమస్యల పైన, త్రాగునీరు పైన దృష్టి సారించకుండా కార్యాలయం వరకే పరిమితమైన పంచాయితీ కార్యనిర్వాహణాధికారి పై ఉన్నతాధికారులు అధికారులు స్పందించి, చర్యలు చేపట్టాలని కోరారు. పంచాయయితీ లో గల మురికి కాలవల్ని శుభ్రం చేయాలని, బానయ్యకోనేరు లో పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ పర్యవేక్షణలో సిపిఐ మహిళ మండల కార్యదర్శి సోమాదుల దేవి, ఓమ్మి సత్యవతి పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట -చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తాండూరు , ఆగస్టు 2 :**

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, తాండూరు, కోట్పల్లి మండలాలకు, తాండూరు పట్టణానికి చెందిన 170 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 56,60,000/- (యాభై ఆరు లక్షల అరవై వేల) విలువ గల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను నాయకులతో కలిసి పంపిణీ చేశారు.



# హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణానికి శంకుస్థాపన - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు , ఆగస్టు 2 :**

హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిశంకుస్థాపన చేశారు. శనివారం తాండూరులోని ఖాంజపూర్ గుట్ట సమీపంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించే హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను మాటలు మాట్లాడను కానీ, పని పక్కా చేయిస్తానని అన్నారు. నియోజకవర్గంలో అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు. జంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం అభివృద్ధి, ఏకాంబరి దేవాలయంకు ప్రత్యేక రోడ్లు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



# .వైభవంగా శ్రావణమాస ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త**

శనివారం నాడు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ ,బిడి రెడ్డి గార్డెన్స్ లో ఎస్ 3 ఈవెంట్స్ వారి అద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రావణమాస ఎగ్జిబిషన్ సేల్ కార్యక్రమంలో లిబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ 3 ఈవెంట్స్ సభ్యులు సబితా రెడ్డి, శ్రీలత, స్వప్న, మరియు రెడ్డి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నూకల పద్మ రెడ్డి, మహిళ నాయకురాలు కవిత రెడ్డి, గీత రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్ష ప్రతి ఒక్కరికి చేస్తాం

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి:

## టీడీపీ డివిజన్ నాయకుడు పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పుట్టిన శిశువు ప్రస్తుతం సున్నా వయస్సు నుండి 40వ సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరిని సికిల్ సెల్ అనిమియా రక్త పరీక్ష తో పాటు రక్త శాతం ఎంత ఉందో రక్త పరీక్ష ద్వారా తెలుసుకునే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుందని తద్వారా ఏ వయస్సులో ఎంత రక్త శాతం తెలుస్తుందని అలాగే సికిల్ సెల్ అనిమియా ఉందని నిర్ధారణ అయితే పూర్తి స్థాయి నిర్ధారణ కోసం పాడేరు జిల్లా ఆసుపత్రిలో పంపిస్తామని ప్రజారోగ్యాంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రాధమిక దశలోనే అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని ఇది కూటమి ప్రభుత్వంలో సాధ్యం అవుతుందని గతంలో మరణాల సంఖ్య ఎక్కువ ఉండేదాని కూటమి ప్రభుత్వంలో గ్రామస్థాయిలో ప్రజారోగ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తుందని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఎం ఎల్ హెచ్ పీ ప్రియాం,ఏ ఎన్ ఎం సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# అన్ని దానాల కన్నా అన్నధానం గొప్పది

**తాండూరు / ఆగస్టు 2 :**



శనేశ్వరుని ని కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలని అంబేద్కర్ ప్రజా సంగం జిల్లా కన్వీనర్ బీజే వెంకటేష్, జర్నలిస్ట్ లక్ష్మన్ అన్నారు. శనివారం శ్రావణ మాసం సందర్భంగా మోమిన్ పేట్ మండలం ఎంకతల శనేశ్వర ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు.



# మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పిఎస్, కెన్ పిఎస్ నాయకులు

**తాండూరు, ఆగస్టు 2 :**

ఎమ్మార్పిఏస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను ఎమ్మార్పిఏస్, కెన్ పిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం కొడంగల్ లో నిర్వహించిన వికలాంగులు, వృద్ధులు , వితంతువులు, ఒంటరి మహిళలు కు చేయూత పింఛన్ కొరకు జరిగిన సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పిఏస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరిగింది. సభ జరిగిన తర్వాత ఎమ్మార్పిఏస్ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఆనంద్ కుమార్ మాదిగ , కెన్ పిఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రప్ప మర్యాదపూర్వకంగా మందకృష్ణ తో కలవడం జరిగింది.



# పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ డివిజన్లోని కమలానగర్ , శారదా నగర్ ,హుడా సాయి కాలనీల కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం నాడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో ప్రధాన భూమికను పారిశుధ్య కార్మికులు పోషిస్తారని వారి ఆరోగ్య పరిరక్షణనే ధ్యేయంగా ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు, డివిజన్లో పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించకూడదని మీకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసి వంశీ కృష్ణ , శానిటేషన్ డీఈ నీలిమ , %బూ%ఎస్ ఎస్ చంద్ర శేఖర్, పివో బలరాం,రాజు, శానిటేషన్ సూపెర్వైసోర్లు మధు, శ్రవణ్, రాజ్ కుమార్ మరియు అయ్యా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొర్ర గౌతమి- రాంసింగ్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**



యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి- రాంసింగ్ నాయక్ ఎన్నికైనారు ఈమేరకు శుక్రవారం యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ లు ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఇందిరా ఫెలో. శక్తి అభియాన్ కార్య క్రమంలో చురుకైన పాత్ర పోషించి నందుకు. నియామకం చేసినట్టు తెలిపారు. కాగా మొన్నటి వరకు గౌతమి మైనంపల్లి ఎంపీ టీసీగా కొనసాగుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మైనం పల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గౌతమి భర్త రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్ కి ప్రధాన అనుచరీడుగాఉన్నారు తన ఎన్నికకు సహకరించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ కి ఇంచార్జ్ కృష్ణ అలువరు కి.శక్తి అభియాన్ ఇంచార్జ్ మనీష్ శర్మ కి. రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ కి.ఇంఛార్జి ఖాలీద్ కి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కి. శక్తి అభియాన్ రాష్ట్ర ఇంఛార్జి సౌజన్య కి.శివాలాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

### -ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు-రేషన్ కార్డులు పంపిణీ చేసిన

### -ఎండి.అజీజ్ పాషా,అట్లూరి హరిబాబు మంజుల.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**



తెలంగాణ రాష్ట్ర కెప్టెన్ నలమాద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 19వ, వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను మంగళవారం టి.పి.సి.సి.రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా,మాజీ వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజీజ్ భాషా,మంజుల మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దక్కిందని,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామని,మిగిలిన పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. సన్న బియ్యం ఒక చారిత్రాత్మక పథకం గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని,ప్రతి ఒక్కరూ కడుపునిండా అన్నం పెట్టే పథకం,చరిత్రలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం తెలంగాణా రాష్ట్రంలో అమలవుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం,అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు. హుజూర్ నగర్ మండలానికి 3,000 నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు.పేదల కోసం రేషన్ కార్డుల పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేబడుతుందని అన్నారు అజీజ్ భాషా,మంజుల. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశారని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకు రైతు ఋణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో ఉన్న జక్కుల మల్లయ్య, బెల్లంకొండ వెంకటనారాయణ,సమ్మెట సుబ్బరాజు,కోల మట్టయ్య,బొడ్డు గోవిందరావు,ముషం సత్యనారాయణ,పి. రామ్మూర్తి,చెన్నం శ్రీనివాస్,గంజి శివ,షేక్ ముస్తఫా,ఎస్.కె.మోహిన్,లబ్ధిదారులు లక్కం వసంత,భవ్య శ్రీ,రెహమత్ బేగం, అనిత,ఈశ్వరి,వెంకట నరసమ్మ, లింగమ్మ,పద్మ,కరీమా,యశోద,గీత,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించిన కోదాడ జర్నలిస్టులు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త ఆగస్టు 02**

మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ మహాన్యూస్ రిపోర్టర్ తోటపల్లి నాగరాజు. ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి. వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈకార్య క్రమానికి ముఖ్య అతి థులుగా టిపిసిసి డెలిగేట్. చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి. సామాజిక ఉద్యమ కారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట శ్రీను, పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మహాన్యూస్ ఎండీ మారెళ్ల వంశీకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహా న్యూస్ కేవలం రాజకీయ వార్తలే కాకుండా,భక్తి టీవీ చానెల్ తో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు. ఇలాసామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అని కొనియాడారు. సమాజహితం సనాతనధర్మంతోసామాజిక కార్య క్రమాలు చేస్తూ, మిగిలిన వారికిఆదర్శంగా నిలవడంఎంతో సంతోషంగా ఉందని. అలాగే భవిష్యత్తులో ఇంకాఉన్నతస్థాయికి ఎదిగి. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగానిలిచి. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ఇతరత్రా కార్యక్రమాలను,వివరించి,అందరి మన్ననలుపొంది, రాజకీయాలకు పార్టీ లకు అతీతంగా పని చేస్తూ, నిష్పక్షపాతికంగా, వ్యవహరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు చెరుకుపల్లి శ్రీకాంత్, చీమచంద్రశేఖర్, ఏపూరి సునీల్, బండ్ల దాస్, కొమ్ము వెంకటేష్, ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ. కో ఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, శ్రీకాంత్. తదితరులు ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### -చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

### -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు-ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర

**నీలగిరవార్త/ఆగష్టు 2/నల్గొండ జిల్లా ప్రతినిధి/శంకర్**

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని మత్తుపదార్థాలను అరికట్టాలని సోషల్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాటును నేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. చిన్నప్పటినుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేందుకు యువత కృషి చేయాలని కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ దూరంగా ఉండాలని, ఆన్లైన్లో బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ల విషయం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుందని ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. దీనికి తోడు గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్ ల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీపికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశురాములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు,జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య,




యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

**ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర**

గంజాయి,డ్రగ్స్ అరికట్టాలని సోషల్ మీడియా బెట్టింగ్ వ్యాపాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం జులై 24న జిల్లాలో యువ చైతన్య సైకిల్ యాత్రను చేపట్టారు. నకిరేకల్ ల ప్రారంభమైన యాత్ర 25 మండలాలు 6 మున్సిపాలిటీలు 450 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టారు. ఊరువాడ తిరుగుతూ గ్రామాలలో ఉన్న పాఠశాలలో అవగాహన సదస్సులో నిర్వహిస్తూ చైతన్య పరిచారు. మండల కేంద్రాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో సైకిల్ యాత్ర చేపడుతుండగా ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్రకు మద్దతు తెలిపారు. గ్రామస్థాయిలో విస్తరించిన గంజాయి డ్రగ్స నిర్మూలన కోసం డివైఎఫ్ఐ చేపట్టిన యాత్రను పలు అభినందించారు. చివరిగా శనివారం మిర్యాలగూడలో యాత్ర ముగిసింది. ముగింపు సభ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యాత్ర చేపట్టిన నాయకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శాలువ పూలదండలతో సత్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ల మహేష్ ఆధ్వర్యంలో యాత్ర బృంద సభ్యులు పుల్లెంల శ్రీకర్, వి. మహేష్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, గద్దపాటి సుధాకర్, పోకుల శశిధర్, బొడ్డుపల్లి నరేష్, రాజేష్, సాయి తేజ యాత్రలో ఉన్నారు.

## జనాభా దామాషా ప్రకారం వైశ్యులకు రిజర్వేషన్ లు కల్పించాలి

### ఆదివారం హైదరాబాద్ లో జరుగు వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయండి

**దేవరకొండ నీలగిరి వార్త**

జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ,స్థానిక సంస్థల ఎన్నికలు నామినేటెడ్ పోస్టుల్లో వైశ్యులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వాసవి క్లబ్ రీజన్ సెక్రటరీ నీలా సంజీవ్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జనాభా దమాశ ప్రకారం 15 శాతం ఉన్న ఓబీసీల్లో అత్యధికంగా ఐదు శాతం ఆర్యవైశ్యులే ఉన్నారని తెలిపారు. ఆర్యవైశ్యుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం,వివిధ పార్టీలకు తెలుసేవిదంగా వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ స్టేడియంలో జరుగు వైశ్య రణభేరి సభకు వైశ్యులు తమ సత్తా చాటే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు..

## తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి: విజయభాస్కర్ గౌడ్.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



బ్యాంకులు అందిస్తున్న వివిధ రకాల సేవలను బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ జిల్లా రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ కొండమల్లేపల్లి శాఖ సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో శనివారం కొండమల్లేపల్లి మండలంలోని దేవరోని తండాలో బ్యాంకులో అందిస్తున్న వివిధ రకాల సేవలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా తక్కువ ప్రీమియంతో అందిస్తున్న వివిధ రకాల భీమ పాలసీల గురించి విపులంగా వివరించారు. అనంతరం బ్యాంకు ఖాతాదారుడు మోతిలాల్ ఇటీవల మృతి చెందగా అతనికి మంజూరైన బీమా పాలసీ నగదు 2 లక్షల రూపాయల చెక్కును అతని భార్య పద్మ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నల్గొండ జిల్లా రీజినల్ మేనేజర్ విజయభాస్కర్ గౌడ్, చీఫ్ మేనేజర్ దేవేందర్, కొండమల్లేపల్లి శాఖ మేనేజర్ చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీ హర్ష, అభిలాష్, సతీష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ అంకులమ్మ, మహేష్, హేమ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం

### ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 3**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల మండలం నుండి నేడే హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సమావేశానికి సూర్యాపేట జిల్లా నుండి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా నుండి అన్ని మండలాల ఆర్యవైశ్య సోదరులు కదం తొక్కుతూ చేయి చేయి కలుపుతూ మేమెంతో మాకు అంత అనే నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్యవైశ్య నాయకుల పోరాట పటిమకు మద్దతిస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులందరూ హాజరై రణవీర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అద్దిరాల మండల కార్యవర్గ సంఘ అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఓబీసీలు అత్యధికంగా 15% ఉన్న ఆర్యవైశ్యులు ఐదు శాతం మంది ఉన్నారు రాజకీయాలలో వెనుకబడి ఉన్న మనం అవకాశం ఉన్నచోట స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ఆర్యవైశ్య సత్తా చాటాలని ప్రభుత్వం నుండి మనకు రావలసిన వాటాను మనం పొందేటందుకు పోరాటం చేయాలని రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ముందుకు వచ్చి పోరాడాలని అన్నారు జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సోమనర్సయ్య కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు రాజా కార్యదర్శి నూనె నాగన్న ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య మహంకాళి సోమయ్య మహంకాళి ప్రణీత్ బ్రహ్మ దేవర బిక్షం బ్రహ్మదేవర శ్రీనివాస్ మాదుగుల శంకర్ తోట సురేష్ నోముల పాపారావు శ్రీరామ్ రామ్ కుమార్ మహంకాళి సూర్యనారాయణ మహంకాళి రమేష్ నోముల మహేష్ దారం మోహన్ అజయ్ వీరేశం మరి ఎందరో ముఖ్య నాయకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

## వగ్గు జనార్ధన్ సేవలు మరువలేనివి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వగ్గు జనార్ధన్ ప్రధానోపాధ్యాయు లుగా ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని,వారి సేవలు మరువలేనివని పిఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు. మోతే మండలం నామవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వగ్గు జనార్ధన్ పదవి విరమణ కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ నందు కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ టి యు కృషి ఫలితంగానే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించారని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడడం వల్లనే ప్రమోషన్లు సాధ్యం అయినాయని అన్నారు. వగ్గు జనార్దన్ పదవివిరమణ తరువాత ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పిఆర్టియు యూనియన్ లో చేరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పిఆర్టియు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పిఎఫ్ పెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వగ్గు జనార్ధన్ రోజారమణి దంపతుల ను ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మోతే మండల అధ్యక్షుడు ఊట్కూరు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపెల్లి కిరణ్, వగ్గు జనార్ధన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 3





సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల లో శనివారం ఎస్పీ కే నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దిరాల ఎస్సై వీరన్న మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల మరియు కళాశాలలో షీ టీమ్స్ సైబర్ కళాశాలలో రోడ్డు ప్రమాదాల పైన పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎస్సై వీరన్న మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపీఎస్ ఆధ్వర్యంలో షీ టీమ్స్ డ్రగ్స్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు ప్రతి స్కూల్ కాలేజీ పిల్లలు చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావొద్దు బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలుపవద్దు ఇతరులు ఆశ చూపితే వారికి ఆకర్షితులు కావద్దు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి తల్లిదండ్రులను గురువులను గౌరవించి ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే సి టీం కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయూద్దన్నారు వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని అన్నారు మొబైల్ యాప్ లలో వచ్చేటటువంటి అవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయొద్దని తెలిపారు యువత చెడు వ్యసనాల బారిన పడవద్దన్నారు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని అన్నారు అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శైలజ పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ హరికృష్ణ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య సభ్యులు గోపయ్య చారి గురులింగం నాగార్జున కృష్ణ విద్యార్థినిలు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వృత్తి లో నైపుణ్యం సాధించిప్పుడే ప్రజల న్యాయం అందించగలం.

## డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్.






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోలీసు అధికారులు వృత్తిలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించినప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించగలుగుతారని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పిటిసి మామూనూర్ వేదికగా గత మూడు రోజులగా జరుగుతున్న రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ శనివారం రాత్రి ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటిసి కి చేరుకున్న అతిథులకు పోలీస్ కమిషనర్ పుష్ప గుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథిల చేతుల మీదుగా వివిధ విభాగాలలో ఛాంపియన్ షిప్ సాధించిన పోలీస్ విభాగాలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో అత్యధిక మెడల్స్ సాధించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ డీజీపీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఈ పోటీలలో విజయం సాధించిన పోలీస్ సిబ్బందికి అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. ఇది స్ఫూర్తి తో రాబోవు జాతీయ పోలీస్ డ్యూటీ మీటిలో మరిన్ని పతకాల సాధించాలన, ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీసులు తమ వృత్తిలో మరిన్ని మేలుకువలు, నైపుణ్యం పొందగలు గుతారని తద్వారా మరింత మెరుగైన పోలీసింగ్ ను అందించగలుగుతారన్నారు .అలాగే దర్యాప్తు నిర్వహించడంలో ఈ డ్యూటీ మీట్లు పోలీస్ అధికారులకు మరింత దోహద పడుతాయని తెలిపారు.జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ రెండవసారి వరంగల్లో రాష్ట్రస్థాయి డ్యూటీ ముగింపు కార్యక్రమానికి రావడం సంతోషంగా వుందని. తాను ఎస్పీగా ఉన్న సమయంలో నిర్వహించిన డ్యూటీ మీట్ గుర్తుకు వస్తున్నాయని. త్వరలోనే జైళ్ళ విభాగంలో కూడా రాష్ట్రస్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొం దించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా షో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, సిఐడి డీఐజీ నారాయణ నాయక్,వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు, డా. సత్య శారద, స్నేహ శిబరీష్, భూపాల్ పల్లి మహబూబాబాద్ జిల్లా ఎస్పీలు కిరణ్ కర్గే, సుధీర్ కేకన్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ,ఎన్. పిడిసిఎల్ సి. యండి వరుణ్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బజాజ్ తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘోరంగా విఫలమైన చంద్రబాబు పాలన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ఘాటు విమర్శలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (2 ఆగస్ట్ )



ఎమ్మిగనూరు, పట్టణంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యతను తీసుకున్న టీడీపీ నేత చంద్ర బాబు నాయుడు, ఒక్క ఏడాది వ్యవధిలోనే తన అసమర్థతను, అసంకల్పాన్ని, అసాధి కారతను నిరూపించు కున్నారని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిం చారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 19వ, 20వ వార్డులలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన "బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ" ఇంటింటి ప్రచార కార్యక్ర మంలో పాల్గొన్న నేతలు ప్రజలకు కూటమి మోసాలను విప్పిచెప్పారు. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక మార్గనిర్దేశనలో,ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకులు,బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్య క్షతన, 19వ వార్డు కౌన్సిలర్ పూజేశ్వరి, 20వ వార్డు కౌన్సిలర్ బంగి ప్రమీల, వార్డు ఇంచార్జ్ బంగి శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ మాట్లా డుతూ ప్రచార హడావిడిలో ప్రజలను మోసించిన చంద్రబాబు కార్యా చరణలో శూన్యం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2024 సాధారణ ఎన్నికల సమ యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోలో దాదాపు 100కి పైగా హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఒక సంవత్సరం గడిచినా ఈ హామీలలో ఒక్కదాన్ని కూడా కార్యరూపం లోకి తేవడం జరగలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కూటమిలోని ఇతర నేతలు ఈ హామీలను మరిచి, మౌనవ్రతం పాటిస్తూ అధికారాన్ని స్వార్థ ప్రయోజ నాలకు వినియోగించు కుంటున్నారని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు మాట్లాడుతూ పెన్షన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసు కుంటున్న వైఖరి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క అర్హుడికి పింఛన్ మంజూరు చేయడం, ఇంటి వద్దకే పెన్షన్లు అందించడాన్ని ప్రజలు చూడగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెన్షన్లు "వెరిఫికేషన్" పేరుతో వితతు పెన్షన్లు, మానసిక, అంగ వైకల్యం వంటి వాటిని చాలా పెన్షన్లు నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. నెలల తరబడి పింఛన్ కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితిని సృష్టించిందని మండిపడ్డారు. కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, ప్రస్తుతం కొన్ని కేసుల్లో మాత్రం పింఛన్లు మంజూరు చేస్తున్నప్పటికీ అవి కూడా మృతుల భార్యలకు మాత్రమే వస్తున్నా యంటే "కొత్త పింఛన్ రావాలంటే భర్త చావాలి" అన్నట్టుగా తీరు కనిపిస్తోందని, ఇది ప్రభుత్వ అనాగరిక ధోరణికి నిదర్శ నమని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్ని స్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిం చడం, అరెస్టులు చేయడం, బలప్ర యోగంతో అణచివేయడం వంటి చర్యలు చేపడుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అభిప్రాయ స్వేచ్ఛను అణచివేస్తూ ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం త్వరలో ప్రజల చేతుల్లోనే తగిన బుద్ధి పొందుతుందన్నారు. సామాన్య ప్రజల చైతన్యం చంద్రబాబు ప్రభుత్వం పెనుపాయలదేనని వ్యాఖ్యానించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి వచ్చిన పురోగతి, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత ప్రజల మదిలో నిలిచిపోయిందని నేతలు గుర్తు చేశారు. అర్హత ఆధారితంగా ప్రతిఒక్కరికి ప్రయోజనం చేకూర్చిన జగనన్న పాలనతో పోల్చితే, చంద్రబాబు పాలన ఆశాభంగాన్ని మిగిల్చిందన్నారు. గ్రామ, వార్డు వలంటీర్ వ్యవస్థ, నవరత్నాల అమలు, నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేసే విధానం ప్రజల గుండెల్లో నిలిచి పోయిందని చెప్పారు.రైతులు, మహిళలు, యువత, వృద్ధుల ఆశలు గాలిలో కలిసి పోయిన చంద్రబాబు హామీలు ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించి, అవి అమలు కాలేదని ఇంటింటికీ చెబుతూ "బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ" అనే నినాదాన్ని ప్రజల్లో నాటుతు న్నామని నాయకులు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కేవలం విమర్శ కంగా కాకుండా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించే ఉద్యమంగా అభివృద్ధి చెందు తోందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా ఉంటుంది ప్రస్తుత పాలనపై విసిగిపోయిన ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి జగనన్నే మార్గం అని ప్రజలు గుర్తించారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పచ్చ పార్టీ నేతల మోసాలను ప్రజలకు తెలియజేయడం వైసీపీ కార్య కర్తల ధ్యేయంగా మారిందని, ఈ ఉద్య మాన్ని ప్రతి వార్డు, ప్రతి గడప దాకా విస్తరిం చేందుకు సన్నద్ధంగా ఉన్నామని ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి పి రాజారత్నం,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అక్టివిటి కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రుద్రాక్షల బజారి,మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాఖన్, జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ,పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి, పాల్గొన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ సాధించిన కొత్త గోల్కొండ తండా గ్రామానికి చెందిన గిరిజన వాసి -డాక్టర్. బానోత్ బాల సుబ్రమణ్యం.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 2

సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, కొత్త గోల్ తండా గ్రామానికి చెందిన బానోతు కోట, లక్ష్మి (లేటు) వారికీ జన్మించిన డాక్టర్. బానోతు బాలసుబ్రహ్మణ్యం ,యూనివర్సిటీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో "ఇంటర్ హార్మోనిక్ కరెంట్ కంపెన్సేషన్ యూజింగ్ బ్యాక్ స్టెప్పింగ్ కంట్రోల్ స్ట్రెటజీ ఫర్ గ్రిడ్ కనెక్టెడ్ డీజీ యూనిట్" టాపిక్ మీద పరిశోధన( రీసెర్చ్ ) చేయటం జరిగింది,సూపర్వైజర్ ప్రొఫెసర్ ఎం. బాలసుబ్బారెడ్డి, కో.సూపర్వైజర్ జి. మల్లేశం సహాయం తో పరిశోధన పూర్తి చేయటం జరిగింది. ఇంత మంచి యూనివర్సిటీ లో డాక్టరేట్ వచ్చినందుకు నాకు చాలా ఆనందం గా ఉందని అదేవిధంగా పిహెచ్డీ అడ్మిషన్ తీసుకున్న రోజే అమ్మను(లక్ష్మి) కోల్పోయాను అని, మాది చాలా నిరుపేద కుటుంభం, అమ్మ కూలి పనులకు పోయి ఎంతో కష్ట పడి నా చదువుకు కావలిసిన బుక్స్ సమాకూర్చేది.గవర్నమెంట్ స్కూల్ నుండి పి హెచ్ డి వరకు ప్రోత్సహించినందుకు అమ్మ కి జీవితాతం రుణపడి ఉంటానని, ఈ గౌరవప్రదమైన డాక్టరేట్ ను అమ్మకే అంకితం చేస్తున్నాని, అదేవిధంగా ప్రొఫెసర్.మంగు నాయక్ వైస్ ప్రిన్సిపాల్, పరిశోధనలో సలహాలు, సూచనలు ఇచ్చినదుకు వారికీ మరియు నా కుటుంభం తరుపున నాకు సపోర్ట్ గా ఉన్నా అక్క,బావ, దారవత్ సుశీల, రామ. అన్న, వదిన,బానోవత్ రవి నాయక్, సుచిత్ర, అదేవిధంగా నాతో తోడుగా పరిశోధన సమయంలో సపోర్ట్ గా నిలిచినా నా భార్య బానోతు జ్యోతికి, పిల్లలు, అరుష్ నాయక్, రుద్రభవేష్ అందరికి పేరు పేరు నా నాయొక్క హృదయ పూర్యక నమస్కారాలు అని డాక్టర్.బానోతు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.



# గొర్రెల పంపిణీ లో జరిగిన కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి

## తెలంగాణ గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్ ) జిల్లా గౌరవ సలహాదారులు మట్టి పెల్లి సైదులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ లో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్ ) జిల్లా గౌరవ సలహాదారులు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో 1000 కోట్లకు పైన అవినీతి అక్రమాలు జరిగాయని ఈడి గుర్తించిందన్నారు. గొర్రెల మేకల పెంపకం దారులకు వెళ్ళవలసిన నిధులు ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు వెళ్లినట్లు నిర్ధారణ అయిందన్నారు. ఇటీవల ఈడి చేపట్టిన దాడులలో అనేక కీలక ఆధారాలు లభించాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా గొర్రెల పంపిణీలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ఈడి ప్రత్యేక దృష్టి పెట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అక్రమాలను వెలికి తీయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గొర్రెల వ్యాక్సిన్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా విక్రయాలు జరుగుతున్నాయని వీటిపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు దృష్టి పెట్టి ఆంధ్ర వ్యాక్సిన్ అమ్ముతున్న వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గొర్రెలు, మేకలు రోగాల బారిన పడుతున్నాయని ప్రభుత్వం వెంటనే గొర్రెల మేకలకు మందల వద్దని వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వీరబోయిన రవి, జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, ఉపాధ్యక్షులు కంచు గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలేజ్ లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం రోజున వరంగల్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజ మేడమ్ ఇంతేజార్గంజ్ పోలీస్ లు ఉమ్మడిగా వరంగల్ స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలేజీలో, కృష్ణ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించి పిల్లలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు ఇంకా అనేక చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.



## గిరిజన మైనార్టీ శాఖ మంత్రిని కలిసిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం హైదరాబాదులో సంక్షేమ గిరిజన మైనార్టీ శాఖ మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి .మాజీ శాసనసభ్యులు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి మునిసిపల్, కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ హరిత గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జిటి నిబంధనల ప్రకారం కోట చెరువును, శుభ్రం చేయించాలని, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఎన్జీటీ ఆదేశించిన విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ , బయో హజార్డ్ మేనేజ్మెంట్ లను ప్రాసెసింగ్ చేసి డాక్యుమెంట్ తయారు చేసి అందజేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న లెగసీ వ్యర్థాలను టెండర్ ప్రాసెసింగ్ చేయాలని అన్నారు. ఎన్ జీ టి విధి విధానల ప్రకారం 17 ఏకరాల ల్యాండ్ ను రాంపూర్ డంప్ యార్డ్ లో నిర్వహించడం తో పాటు బయో మైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ల్యాండ్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని నియంత్రించడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని బల్దియా కమిషనర్ తెలిపారు.హరిత గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జిటి నిబంధనలను అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం త్వరలో జరిగే వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని, అందుకోసం కాలుష్య నియంత్రణ మండలి, పురపాలికల, కార్పొరేషన్ తరపు నుండి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేయాలని, నగరంలోని కాలనీ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి వినాయక విగ్రహాలను పూజించెల అవగాహన కలిగించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసేలా శిక్షణ అందజేసి వాటిని కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ. సునీత, బల్దియా సి ఏం హెచ్ ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్. నర్సంపేట, వర్ధన్నపేట మునిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఓ సిటీ కాలనీ ఆర్చి నిర్మాణ పనులు ప్రారంభం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో ని ఓ సిటీ కాలనీ లో గత 15 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న నర్సంపేట రోడ్డులోప్రధాన ఆర్చి పునర్ నిర్మాణ పనులు శనివారం కూడా అధికారులు ప్రారంభించారు . రాష్ట్ర మంత్రి కొండ సురేఖ మాజీ ఎమ్మెల్సీ మురలీధర్ రావు సహకారంతో పునర్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఓ సిటీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సొల్లేటి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రెండు మూడు నెలలలో ఆర్చిని నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, పాత ఆర్చి పిల్లర్లు తొలగించినట్లు ఓ సిటీ కాలనీ అధ్యక్షుడు తెలిపారు ఓసిటీ కాలనీ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మురళి ధరరావు , కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, కూడా అధికారులకు కాలనీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఓ సిటీ కాలనీ అధ్యక్షుడు సొల్లేటి శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొంతుల శోభన్, వైస్ ప్రెసిడెంట్ సంజీవరావు, కొనగల శ్రీనివాస్, అశోక్ , ప్రభాకర్ ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మండల డివిజన్ అధ్యక్షుల శిక్షణ శిబిరం పాల్గొన్న. వరంగల్ బిజెపి సీనియర్ నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల శిక్షణ శిబిరం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దలు, సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షుల తోటి కలిసి పాల్గొన్న రాష్ట్ర నాయకులు వన్నాల వెంకటరమణ,కొండేటి శ్రీధర్, కారంపూడి ఉమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.



# పంట మార్పిడిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

### మామూనూరు లో ఏరువాక సాగుబడి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పంట మార్పిడిపై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన 'ఏరువాక రైతు బడి 'కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వ్యవ సాయ శాఖ డైరెక్టర్ అనురాధ, హార్టి కల్చర్ అధికారి శ్రీని వాస రావు లో పాల్గొని రైతులకు అవగా హన కల్పిం చారు. ఈ సందర్భంగా పీఎం నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ వారణాసి నుండి వర్చువల్ గా నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరువాక రైతు బడి అనే కార్యక్రమాన్ని ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దీనిని రైతు లందరూ వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధి కారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. జిల్లాలో సన్న బియ్యం పంటతో పాటు కూరగాయలు, పందిరి సాగు మొక్కలు, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ విధి విధానాలను వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులు , వ్యవసాయ శాస్త్రజ్ఞులతో పంటలపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సాహం కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ గారు పంటల ఆరోగ్య దీపిక కార్డులను తయారు చేసి ఎరువుల వివరాలను పొందుపరిచే విధంగా తయారుచేసి రైతుల అవగాహన కల్పించడంలో రైతులు హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ రైతుల కొరకు జిల్లా కలెక్టర్ పంట ఆరోగ్య దీపిక కార్డులు అందించడం పట్ల కరతాల ధ్వనులతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, సైంటి స్టులు రైతులు పాల్గొన్నారు. అనంతరం ఎనుమాముల లోని అక్షయ పాత్ర బోజన తయారి యూనిట్ ను సంద ర్శించి బోజన తయారి విధానాన్ని పరిశీ లించారు. హైజినిక్ క్వాలిటీ భోజనం తయారు చేసే విధానాన్ని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.



# పోరాటాలకు సిద్ధం కండి

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృత సమావేశం ఈరోజు ఉదయం 11 గంటలకు ఉరుసు గుట్ట వద్ద గల పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్లో జరిగింది. దీనికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య హాజరై కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలు అమలుకు నోచుకోలే దన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని , నల్లధనాన్ని వెలికి తీసి ప్రజల అకౌంట్లో 15 లక్షల వేస్తామని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, ఉపాధి కూలీలకు చేతినిండా పని కల్పిస్తామని, భారత దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తామని అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని అన్నారు. పెహల్గాం ఉగ్రవాదులను సజీ వంగా పట్టుకోలేకపోయిందని అన్నారు. బిజెపి పాలనలో మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించిన చరిత్ర మనకు సిగ్గుచేటు అని అన్నారు. గవర్నర్ల వ్యవస్థను ఉపయోగించి రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ప్రయత్నం చేస్తుంఎదని అన్నారు. దేశ సంపద కొద్ది మంది కార్పొరేట్ల చేతుల్లోకి కేంద్రీ కృతమయ్యే విధంగా బిజెపి పాలన కొనసా గుతుందని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన లౌకికతత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం బిజెపి తుంగలో తొక్కుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని రూపుమాపి ఆ స్థానంలో మనువాద రాజ్యాం గాన్ని అమలు పరచాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. విద్యా వ్యవస్థలో చరిత్రను వక్రీకరించే విధంగా పాఠ్యాంశాల రూపకల్పన చేసి నూతన విద్యా విధానాన్ని తీసుకొస్తుందని అన్నారు. రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయలేక పోయిందని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్లో చాలా తక్కువ నిధులు కేటాయిస్తూ కూలీల కడుపు కొడుతుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసి మళ్లీ బానిస వ్యవస్థను తీసుకువచ్చే విధంగా పని గంటలు పెంచుతూ కార్మికుల శ్రమను దోచడానికి నూతన కోడ్లను తీసుకువచ్చిందని అన్నారు. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి కుయుక్తులు పన్నుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతు భరోసా, రుణమాఫీ మొదలగు హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు. వరంగల్ నగరంలో నివాస ప్రాంతాలలో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు మొదలగు సమస్యలు పేరుకు పోయాయని ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఆగస్టు సెప్టెంబర్ నెలలో పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని ప్రజలందరూ దీనికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు రత్నమాల, ఆరూరి కుమార్, ప్రశాంత్, దుర్గయ్య, బషీర్, కోరబోయిన కుమారస్వామి, సాంబయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## విజయ తెలంగాణ డెయిరీని సందర్శించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం హనుమకొండ ములుగు రోడ్డు సమీపంలో గల విజయ తెలంగాణ డెయిరీని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ ప్రధాన కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యత నియంత్రణ విధానాలు మరియు విస్తరణ ప్రణాళికల గురించి సమగ్రమైన వివరణను అడిగి తెలుసుకున్నారు. దామెర మండలం లో నూతన పాల డైరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నూతన డైరీ టెక్నాలజీకి అనుగుణంగా పాల డైరీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.పాలకుల సహకారం ద్వారా డెయిరీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించారు.డెయిరీ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం గురించి వివరించారు.డెయిరీ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో నుండి పాల సేకరణ ప్రక్రియ, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ల (%దీవీజఖం%) ద్వారా శీతలీకరణ, ప్రక్రియకరణ కేంద్రాలలో పాల ఉత్పత్తుల తయారీ విధానం అధికారులు వివరించారు.పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ధరలు, ఆహార %ఎశీఅఎవతీఖ్వం% పశు ఆరోగ్య శిబిరాల ద్వారా సహకారం,ఉత్పత్తులు, మార్కెటింగ్,విజయ తెలంగాణ డెయిరీ ఉత్పత్తులుగా పాలు, పెరుగు, మజ్జిగ, వెన్న, పన్నీర్, ఘీ మొదలైనవి వివరాలు తెలుసుకున్నారు.నాణ్యత నియంత్రణ %×ూ× , ఖీూూ×% ప్రమాణాలతో నాణ్యత పరీక్షలు, హైజీన్ నిబంధనలు పాటిస్తూ ఉత్పత్తి ప్రక్రియ,డెయిరీ సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త మార్కెట్లలో విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుట ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా %ణ=ఖూ% మేన శ్రీనివాస్ , వరంగల్ %ణ=ఖూ% కౌసల్య దేవి విజయ తెలంగాణ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డా శ్రవణ్ కుమార్ కుమార్ మరియు డెయిరీ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ పి. అశోక్ కుమార్ గారు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ, మనస్తత్వ శాస్త్ర విభాగంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి కళాశాలలో విద్యార్థులకు న్యాయ మరియు మనస్తత్వశాస్త్ర విభాగములలో అవగాహన కల్పించుటకు లీగల్ సెల్ అడ్వకేట్ సురేష్ మనస్తత్వ శాస్త్ర నిపుణులు పండు కామ్టేకర్ గార్లు విద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన కలిగించారు. అందులో ముఖ్యంగా 2006 బాల్య వివాహ చట్టం మరియు 2021లో సవరించిన చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ ఆడపిల్లల వివాహ వయస్సు గురించి తెలిపారు. కామ్టేగారు విద్యార్థుల మానసిక స్థితి కౌమార దశలోఎలా ఉంటుందో తెలుపుతూ ఈ దశలో వచ్చే అనేక మానసిక సమస్యలను ఎలా అధిగమించాలో సూచనలు ఇచ్చారు. ఎంతో ఉపయోగమైనటువంటి ఈ సదస్సులో బీసీ వెల్ఫేర్ జూనియర్ లెక్చరర్ సురేష్ పాల్గొని విద్యార్థులతో పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు ఉపయుక్తమయ్యే పుస్తకాలను కళాశాలకు విరాళముగా అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి రాధిక వైస్ ప్రిన్సిపల్ స్రవంతి , అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కళాశాలలో చేరుటకు ఆసక్తి ఉన్నవారు 799 5010683, 7702676584 ఈ నెంబర్లను సంప్రదించగలరు ప్రిన్సిపాల్ తెలియజేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నగర పరిధి లోని జంక్షన్‌లను సుందరం గా తీర్చిదిద్దాలి

## -నగర మేయర్ గుండు సుధారాణి-కమిషనర్ తో కలిసి జంక్షన్ ల స్థితి గతులు శానిటేషన్ టౌన్ ప్లానింగ్ పరిశీలనలు

## -స్పాంజ్ పార్క్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగర పరిధి లోని జంక్షన్ లను సుందరం గా తీర్చిదిద్దాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి జంక్షన్ ల స్థితి గతులు శానిటేషన్ తో పాటు టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశా లను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయం ముందు, జెమినీ టాకీస్ జంక్షన్, పోతన రోడ్ లో గల జెండా ప్రాంతం ముందు, రామన్నపేట స్థూపం వద్ద, బి ఆర్ నగర్ ప్రాంతం లో, ఉర్సు జంక్షన్, ఉర్సు బండ్ వినాయక నిమజ్జన ప్రాంతం, నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ మెట్టుగుట్ట జంక్షన్ ఫాతిమా జంక్షన్, రెడ్ క్రాస్ భవన్ వద్ద గల హనుమాన్ ఆలయం, హన్మకొండ కలెక్టర్ నివాస భవనం ముందు, కాళోజీ జంక్షన్ ములుగు రోడ్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో లో జంక్షన్ ల స్థితి గతులు శానిటేషన్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ జెమినీ టాకీస్ జంక్షన్ ను విస్తరించి అభివృద్ధి చేయాలని పోతన నగర్ జంక్షన్ ప్రాంతం లో కల్వర్టు నిర్మించి గ్రీనరీ ఏర్పాటు చేసేలా చూడాలని ఉర్సు గుట్ట ప్రాంతంలోని జంక్షన్ వద్ద పక్షుల బొమ్మలకు పెయింటింగ్స్ వేయించి సుందరంగా తీర్చిదిద్దాలని ఉర్సు గుట్ట ప్రాంతం నుండి నాయుడు పెట్రోల్ పంపు వరకు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని మెట్టుగుట్ట ప్రాంతంలో ప్రధాన రహదారి పై గల జంక్షన్ ను అభివృద్ధి చేయాలని ఇదే ప్రాంతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన మేయర్ డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాల న్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంతం లో గల జంక్షన్ ను విస్తరిం చాలని, ఫాతిమా జంక్షన్ ప్రాంతంలో సందర్శించి అక్కడ ఉన్న వావ్ వరంగల్ లోగో ప్రాంతంలో మొక్కలు పెరిగి అట్టి లోగో దెబ్బతిని ఉందని అట్టి లోగో కు వెంటనే మరమ్మత్తులు చేపట్టి వినియోగం లోకి తేవాలని కాళోజీ జంక్షన్ ప్రాంతంలో జంక్షన్ ను అభివృద్ధి చేయాలని, ములుగు రోడ్డు జంక్షన్ ను విస్తరించి అభివృద్ధి చేయాలని మేయర్ అధికారులను



ఆదేశించారు.

స్పాంజ్ పార్క్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన ఇటీవల సిడిఎంఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరంలో స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించాలని కమిషనర్ కు సూచించిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాకాలంలో నీటిని పీల్చుకొని భూమి లోకి పంపించి భూగర్భ జలాలను పెంపొందించడానికి వీలుగా స్పాంజ్ పార్క్ లను ఏర్పాటు చేయడానికి పోతన రోడ్డు తో పాటు బృందావన్ కాలనీలో రెండు చోట్ల మేయర్ కమిషనర్ లు స్థల పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇన్చార్జ్ ఎస్ ఈ, సిటీ ప్లానర్ మహేందర్, రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత ఏ సి పి రజిత సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను టి పీఎస్ లు ఏర్షాద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలు బహుకరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చరిత్రకు నిలువైన మన వరంగల్ నగర నడిబొడ్డున గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతుండైన శ్రీ గోవిందరాజస్వామి క్షేత్రపాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో శనివారం స్థానిక శివనగర్ వాస్తవ్యులు అమ్మిరి శెట్టి బిక్షపతి వారి అమ్మ గారైన కీర్తిశేషులు అమీరిశెట్టి రాజమ్మ జ్ఞాపకార్థం అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు సౌకర్యార్థం భక్తులు కూర్చునే విధంగా సిమెంట్ బల్లాలను రెండు ఏర్పాటు చేయడం జరిగినది. అమీర్ శెట్టి బిక్షపతి వారి సహోదరులు అమ్మిరి శెట్టి వెంకటేశ్వర్లు. అమీరిశెట్టి రమేష్ వారి నాన్నగారైన అమిరిశెట్టి సదానందం గార్లు విచ్చేసి భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేయడం జరిగినది పై కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి అధ్యక్షులు శ్రీ మరి పెల్లి సంజీవరావు మరియు %ణ జీ% లడ్డు. శతగోపం అనిల్ లతోపాటు ఆలయ అర్చకులు శ్రీనివాస స్వామి. జగన్నాథం వేణు స్వామి. వరయోగుల కృష్ణమూర్తి. మురళీకృష్ణ. జగన్నాథం రాము లతోపాటు భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హనుమకొండ: హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిల్క్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్టైల్ సెక్టార్ సౌజన్యంతో మహిళలకు ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

వరంగల్ నగరంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యాలయంలో పాత బీటు బజార్ మేజర్వాడలో. డివిఆర్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్కిల్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్టైల్ సెక్టార్ సౌజన్యంతో మహిళలకు ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ గంధ.కల్పన నవీన్.రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన స్కీమును అందరు సద్వినియోగం చేసుకొని మహిళలు ఉపాధి అవకాశాలు పొందే విధంగా కృషి చేయాలని అప్పుడే ఈ స్కీము విలువ ఉంటుందని దానిని అందరూ తూర్జా తప్పకుండా 45 రోజుల పాటు నేర్చుకుని ఉపాధి పొందాలే అని వారు అన్నారు నా వంతు సహకారంగా ఎలాంటి ప్రాబ్లం ఉన్న తప్పకుండా స సహాయ సహకారాలుఅందిస్తాను వారన్నారు ఈ కార్యక్రమంలో మరో అతిథి ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఐదు కేంద్రాల్లో ఈరోజుకు రెండవ కేంద్రంగా ప్రారంభించడం జరిగింది. డి.వి.ఆర్ సంస్థ అధినేత ఉప్పుల శారద సహకారంతో ఈ కేంద్రం వరంగల్ లో పేట్టడం జరిగింది ఇలాంటి కేంద్రాలు మళ్ళీ ఎన్నో ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత శిక్షణ పొంది వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలియజేశారు అందరూ నేర్చుకుని వారి కుటుంబానికి చేదోడువాదాడుగా ఉపాధి అవకాశాన్ని పొందాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో . సెంట్రల్ కోఆర్డినేటర్ అనూష సెంటర్ ట్రైనర్ లహరి మహిళా విభాగ అధ్యక్షురాలు సొల్లేటి కళావతి కోశాధికారి రాజమణి ఆర్గనైజింగ్ సెక్రటరీలు సుప్రియ సంపూర్ణ ఉపాధ్యక్షురాలు అల్లాడి వనజ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లాడి వీరభద్రయ్య సేవాదళ్ కార్యదర్శి కిషన్ సెక్రటరీ సనిక రమేష్ . సీనియర్ నాయకుడు బుజ్జా వెంకటేశ్వర్లు . వీరితోపాటు ట్రైనింగ్ నేర్చుకునే మహిళలు 30 మంది పాల్గొన్నారు.



# తల్లిపాలు శిశువులకు శ్రీరామరక్ష

## హనుమకొండ డిఎంహెచ్వో ఏ. అప్పయ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తల్లిపాల ప్రాముఖ్యతపై, పాలిచ్చే సరైన విధానం పై గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లు లకు అవగాహన కలిగించాలని, అలాగే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగ న్వాడి కార్యకర్తలు ఇచ్చే సూచనలను తల్లులు పాటించాలని హనుమకొండ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ.అప్పయ్య సూచిం చారు ప్రతి సంవత్సరం తల్లిపాల ప్రాముఖ్యత పై ఒకటి ఆగస్టు నుండి ఏడు ఆగస్టు వరకు నిర్వహించడం జరుగుతున్న దనారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి జిఎంహెచ్ హనుమకొండ నందు తల్లిపాల వారోత్సవాల పై వైద్య ఆరోగ్య శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ , సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో గర్భిణీ స్త్రీలు ,పాలిచ్చే తల్లులు , మరియు నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లా డుతూ తల్లిపాల వలన బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది అని , తల్లిపాలు బిడ్డ త్రాగడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఎదుగుదల సరిగా ఉంటుంది అని తెలిపారు. ఏ న్ మ్, ఆశ లు గృహ సందర్శన లేదా చెకప్ కు వచ్చినప్పుడు తగు సలహాలు సూచనలు, పాలు త్రాగించే సరి అయిన పద్ధతిని నేర్పించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి గారు మాట్లాడుతూ తల్లి బిడ్డకు ప్రసవంచిన మొదటి గంటలో ముర్రు పాలు తప్పకుండా పట్టించాలని,ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందటట్లు చూడాలని అన్నారు.తప్పనిసరిగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలుసుకొని బిడ్డకు ముర్రుపాలు అందిటట్లు చూడాలని సూచిం చారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో నేర్పించే సరి అయిన విధానం , భంగిమలను పాటించాలన్నారు. బిడ్డకు మొదటి సంవత్సరం వచ్చేవరకు



తప్పనిసరిగా కేవలం తల్లిపాలు పట్టించాలని తద్వారా బిడ్డలు పోషణలోపం ఏర్పడకుండా ఉంటుందన్నారు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుభాష్ వివిధ అంశాలను సవివరంగా వివరించారు. శ్రీమతి అనిత రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు పాలిచ్చే తల్లులు డాక్టర్లు మరియు సిబ్బంది అందించే సూచనలు తప్పకుండా పాటించాలన్నారు ఈ సదస్సులో సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, కాకతీయ యూనివర్సిటీ పాలకమండ సభ్యులు అనితా రెడ్డి, ఇమ్యూనైజేషన్ అధికారి మహేందర్ , సిడిపిఓ శ్రీమతి విశ్వజ, గీత, డెమో అశోక్ రెడ్డి,పోషన అభియాన్ బృందం , హనుమకొండ మండల అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ మాస్టర్ ట్రేనర్గా కొడిమాల శ్రీనివాసరావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హైదరాబాద్ వారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైస్, హైదరాబాదులో నిర్వహిం చిన ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ఫర్ మాస్టర్ మాస్టర్ ట్రైనర్ వర్క్ షాప్ లో కాకతీయ యూనివర్సిటీ నుండి పాల్గొని స్టేట్ రిసోర్స్ పర్సన్ గా స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్స్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్న కుమార్ నుండి ప్రశాపత్రము తీసు కోవడం జరిగినది . ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ముఖ్యంగా వరంగల్ జిల్లాలో విద్యార్థులకు పర్యావరణ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించి విద్యార్థులను పర్యావరణ మిత్రులుగా చేయడమే లక్ష్యమని అని అన్నారు.



# వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన. శ్రీ భద్రకాళి దేవస్థానం నూతన బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వక అధికారి రామల సునీత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధి కారిగా బాధ్యతలు చేపట్టిన రామల సునీత శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని వారి ఇంట్లో మర్యాదగా పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందజేశారు.



# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో. వైభవంగా శ్రావణ శనివారం లక్ష తులసి అర్చన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జై శ్రీమన్నారాయణ ,శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామివారి దేవాలయం లో శ్రావణ మాసం రెండవ శనివారం రోజున స్వామి వారికి సుప్రభాతం అనంతరం లక్ష తులసి అర్చన చేయగా ఈ రోజు ఉదయం దాదాపు 5000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు లడ్డూ, మరియు అన్నప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు పేర్కొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ పంతం..





నీలగిరి వార్త,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా

కామారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు మహమ్మద్ అలీ షబ్బీర్ పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అధికారంలో ఉండి పది సంవత్స రాల నుండి నిరీక్షించిన పేదల రేషన్ కార్డుల కల నేడు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది కామారెడ్డి పట్టణ కేంద్రంలో గోసంగి కాలోని, ఇంద్రానగర్ కాలనీ, హరిజన వాడలో మరియు బిక్నూరు మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ మరియు సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్అలీ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇల్లు ఇది ప్రజా ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందించే ప్రభుత్వం ఆహార భద్రతలో తెలం గాణ రాష్ట్రందేశంలోనే మొదటి స్థానంలో ఉంది.రేషన్ కార్డు ఆహార భద్రత. కల్పించే కార్యక్రమంలో 1.15 కోట్ల కుటుంబాలలో 93 లక్షల కుటుం బాలకు రేషన్ కార్డులు అందించ డంతో పాటు, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందజేస్తున్నాం. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం భారతదేశ చరిత్రలో ఒక రికార్డుగా నిలిచింది,గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల పొట్ట కొట్టిందిప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. రేషన్ కార్డుల జారీలో పారదర్శ కత కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శ కంగా, గ్రామసభలు ద్వారా అర్హులను గుర్తిస్తూ నిర్వహిస్తున్నాం. అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నాం, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది,ఈరోజు కామారెడ్డి పట్టణానికి సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు దాదాపు 7 కోట్ల రూపాయల వరకు మంజూరయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అనేక కార్యక్రమాలను అమలు చేస్తుంది.మహిళా సంఘాలు మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద ఆరోగ్య బీమాను కూడా అందిస్తున్నాం.ప్రతి సంఘ సభ్యురాలికి జీవిత భీమా తప్పనిసరిగా ఉండాలి .బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నాం.గవర్నర్ ఆర్డీ నేన్స్ కోసం ఇప్పటికే పంపించాంబీసీ రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా ఇల్లు లేని వారికి ఇంద్రమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 మంజూరు చేశాము200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా రాష్ట్రంలో 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

## బుర్గుపల్లి స్థంభంపల్లి నర్సింగాపూర్ అంగన్వాడీ సెంటర్ల లో తల్లిపాలు వారోత్సవం

### వేములవాడ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు వారోత్సవాలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూర్గుపల్లి స్థంభంపల్లి నర్సింగాపూర్ గ్రామలలో ఐసీడీఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజర్ నిర్మల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు పర్యవేక్షణలో జరిగిన తల్లిపాలు వారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలోని తల్లులు పాలిచ్చే స్త్రీలు మరియు యుక్తవయస్సు బాలికలకు తల్లి పాల ప్రాముఖ్యతను చెప్పడం కొలొస్ట్రమ్ మొదటి పాలు యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు (ఏడిఈకే) మరియు రోగనిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉంటుంది శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన. కార్యదర్శిలు శ్రీకాంత్ శేఖర్ ఏఎన్ఎం శ్యామల వరలక్ష్మి అంగన్‌వాడీ టీచర్లు సుష్పలత మరియు రాజేశ్వరి శంకరమ్మ విజయ నీలమ్మ ఆశా వర్కర్స్ భారతి తల్లులు గర్భిణీ స్త్రీలు వారి భర్తలు మరియు అత్త మామలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు







## బావుసాయిపేట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల కేంద్రంలోని బావుసాయిపేట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి7 వ తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలు తాగడం వల్ల పిల్లలకు కలిగే లాభాల గురించి బాలింతలకు కలిగే లాభాల గురించి అవగాహన కలిగించడం జరిగింది. గంటలోపు ముర్రుపాలు తాగించడం వల్ల పిల్లలకు జీవితాంతం వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. ముర్రు పాలు మొదటి టీకాగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కనకలక్ష్మి ఆయా గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా మహా గ్రూప్ చైర్మన్ జన్మదిన వేడుకలు

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహా న్యూస్ టీమ్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయం దగ్గర మహా గ్రూప్ చైర్మన్ మారెళ్ల వంశీకృష్ణ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహా న్యూస్ టీమ్ అందించిన సహకారంతో రాజన్న ఆలయం వద్ద కేక్ కట్ చేసిన అనంతరం పేదలకు, అభాగ్యులకు అన్నదానంతో పాటు కేకు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ దూలం సంపత్ కళా అశోక్ పాత సంతోష్ నక్క వేణు పసుల శ్రీనివాస్ గొండ ప్రసాద్ సగ్గు రాహుల్ కరీంనగర్ మహాన్యూస్ స్టాఫ్ రిపోర్టర్ రామకృష్ణ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## భారత ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య

### విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

భారత పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 149 వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య మహాత్మా గాంధీ సమకాలికుల్లో ఒకరిని, వెంకయ్య 1876 ఆగస్టు 2న కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రు లో జన్మించారని, స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎన్నో జాతీయ పతాకాలు కానీ పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తిస్తూ 1921 విజయవాడలో మహాత్మా గాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారని గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తు చేర్చారని స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో అశోకుని ధర్మ చక్రం చేర్చారని 19 ఏళ్ల వయసులోనే వెంకయ్య బ్రిటిష్ ఆర్మీలో చేరి ఆఫ్రికాలో ఆంగ్లో- బోయర్ యుద్ధంలో పాల్గొన్నారని పింగళి వెంకయ్య గొప్ప దేశభక్తుడు జియాలజిస్ట్ రచయిత కూడా అధ్యాపకునిగా పనిచేశారని, మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో భూగర్భశాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమా పొందారని 1924 నుంచి 1944 వరకు నెల్లూరు మైకా గురించి పరిశోధనలు చేశారని, బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గురించి 'తల్లి రాయి' అనే పుస్తకం రాశారని 1916లో 'భారతదేశానికి ఒక జాతీయ పతాకం' అనే పుస్తకాన్ని రచించారని, ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారని బెజవాడ వేదికగా 1921లో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ వెంకయ్య నుసమావేశానికి పిలిపించి కాషాయం ఆకుపచ్చ రంగులు మధ్య రాట్నం గల ఒక జెండాను రూపొందించాలని కోరారని మహాత్ముడు సూచనలతో జెండా రూపొందించగా సత్యం అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయపడ్డారని దీంతో ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి పతాకాన్ని దేశానికి అందించాడని మధ్యనున్న రాట్నం గ్రామీణ జీవనాన్ని రైతు కార్మికత్వాన్ని స్ఫురింపజేస్తుందని కార్మిక కర్షకులపై ఆధారపడిన భారతదేశం సత్యం అహింసలను ఆచరించడం తో సుభిక్షంగా ఉంటుందని మన ఆశయమని ఆ ఆశయ చిహ్నమే మన త్రివర్ణ పతాకమని ఆగష్టు 2 న ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ దాసరి సుజాత అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## వేములవాడ పట్టణంలోని స్వంత ఇల్లు అడుగు జాగా లేని అర్హులైన 144 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

### -ముఖ్య అతిథిగా హాజరై పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పంపిణి చేసి ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడలో సొంత ఇల్లు జాగా లేని పేదలకు ఇందిరమ్మ రాజ్యంలో వారి సొంతింటి కల నెరవేరుతుంది పట్టణంలో 144 మంది అర్హులకు బస్ డిపో పక్కన ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలంలో ఇల్లు పట్టాలు ఇస్తున్నాం గత ప్రభుత్వ హయంలో నిర్మించి నిరుపయోగంగా మారిన ఇండ్లను పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నాం ఆనాడు ఈ ఇండ్లను పేదలకు ఇవ్వండి అని డిమాండ్ చేశాం ధర్నాలు చేశాం మీతో కాకుంటే ఈ రోజు ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లను ఇస్తున్నాం బస్ డిపో పక్కన ఉన్న నిర్మాణానికి 7 కోట్ల 63లక్షలు మంజూరు అయి అందులో 2 కోట్ల ఖర్చు పెట్టగా మిగిలిన 5కోట్ల 63లక్షలను 144 మందికి పంచుతూ నిర్మాణాలు పూర్తి చేస్తాం 12 బ్లాకులలో జి ప్లస్ 2 తో 144 ఇండ్లు ఉన్నాయి గత ప్రభుత్వం గత పదేళ్లుగా పేదలకు ఇండ్లు ఇవ్వలేదు కానీ మేము ఇచ్చే ఇళ్లతో పేదల కళ్ళల్లో ఆనంద బాష్పాలు కనిపిస్తున్నాయి మేము ఏనాడు అనుకోలేదు ఇలా ఇండ్లు వస్తాయని అని అనుకున్న పేద ప్రజల కల ఈ రోజుతో నెరవేరుతుంది ఇండ్లు పొందిన ప్రజలు అభిమానంతో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టుకున్నారు ఆర్టీసీ ఉచిత బస్సుతో 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకుని ఇటివలే సంబరాలు జరుపుకున్నాం 500లకే సిలిండర్ 200యూనిట్ల ఉచిత విద్యుత్ 20వేల కోట్ల రుణమాఫీ రేషన్ కార్డుల పంపిణీ సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్ల పథకాలు పక్కగా అమలు చేస్తున్నాం ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని, అమలు కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం 5లక్షల రూపాయలు దేశంలో ఎక్కడైనా ఇస్తున్నారా కొందరు కావాలని తమను బద్నాం చేస్తున్నారు నా లగ్గం ఇక్కడే అయిందని నా అత్తగారి ఊరు ఈ పక్కనే అని చెప్పి రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా 100 కోట్లు ఇస్తానని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ ఒక్క రూపాయి ఇవ్వలే 2023వరకు ఏడు ఏండ్లు బడ్జెట్ ప్రవేశ పెడితే రాజన్న ఆలయనికి ఒక్క రూపాయి కేటాయించలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 150కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం ఇది నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను కొంతమంది మూలవాగుపై మూడవ బ్రిడ్జి ఎందుకు కడుతున్నారు అంటున్నారు మరి ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగు రంగుల బ్రోచర్లతో మూల వాగు పై బ్రిడ్జి నిర్మాణ ఫోటోలు చూపించింది మీరు కదా వంతెన భూ సేకరణకు డబ్బులు రాలేదని ఆరోపిస్తున్నారు మరి 6కోట్ల రూపాయలు జమ అయింది నిజం కదా అని అడుగుతున్న కొన్ని ఇండ్లు వక్ఫ్ భూములలో ఉండటం వలన పరిహారం తీసుకోలేదు 47కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేస్తే నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇచ్చాం రూ.76కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి, 35కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం 3కోట్లతో భీమన్న ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం పట్టణ సుందరీకరణలో భాగంగా మూల వాగులో మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నాం మున్సిపల్ పరిధిలోని 28 వార్డులలో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి వేములవాడ పట్టణాన్ని రాజన్న ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న పట్టణంలో 2వేల మందికి ఇంకా ఇళ్లు లేవని లెక్కలు చెబుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి అందరికీ ఇండ్లు వచ్చేల కృషి చేస్తా వారి సహకారంతో ఇండ్ల కొరకు స్థలాన్ని కేటాయించి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా సహకారం అందిస్తాను మీ ఆశీర్వాదంతో గెలిచిన నేను మీలో ఒకడిగా మీ బిడ్డగా ఉంటూ ముందుకు వెళ్తాను రాబోవు రోజుల్లో మీ అందరి ఆశీర్వాదాలు సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీపై స్థానిక నాయకులపై ఉండాలని విజ్ఞప్తి చేస్తున్న వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం హైదరాబాద్ సెక్రటేరియట్లో పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ని మర్యాదగాపూర్వకంగా కలిసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాజీ శాసనసభ్యులు సంజీవరావు పాల్గొన్నారు.



# హాట్ హాట్ కాంగ్రెస్ కాస్త బిస్కెట్ అవుతుంది

-జోరు తగ్గింది బోర్కు వచ్చింది కాబోలు

-మండలంలో పార్టీ కదలికల్లో చురుకుతనం తగ్గింది

-సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదు

-బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సమావేశం జరిగిన రోజు మాత్రమే కనబడిన వెలుతురు

-సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో ధ్వంసమైన మంచినీటిని సప్లై చేసే పైపులైన్లు

-త్రిబుల్ ఐటీ వస్తుందని మండలం నుండి దానిని ఎక్కడికి తరలించారు

-నిరుద్యోగుల నుదుటున రాజీవ్ యువ వికాసం పేరుతో పంగనామాలు

-పైరవీలు మాని ప్రజాపాలన అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ అందేలా చూడండి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**ఆగస్టు 02**

ఎల్కతుర్తి మండలం లో వెలుతురు మందగిస్తుంది అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ శనివారం ఎల్కతుర్తి మండల కూడలి లో పెట్టిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మూడు జిల్లాలు అయినటు వంటి వరంగల్ కరీంనగర్ సిద్దిపేట జిల్లాలను కలిపెటువంటి ఎల్కతుర్తి మండల చౌరస్తాలో రాత్రి లైట్స్ లేకపోవడంతో పొరుగు ఊరు నుండి వచ్చే ప్రయాణీకులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు మరియు రూట్ కి సంబంధించిన సూచికలు లేకపోవడంతో కరీంనగర్ పోయేవారు సిద్దిపేటకు సిద్దిపేటకు పోయేవారు కరీంనగర్ కు అలాగే వరంగల్ ప్రయాణీకులు కూడా దారి తప్పి చాలా ఇబ్బందుల పాలవుతున్నారు సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదు ఈ పనుల్లో భాగంగా నిర్మాణాల వలన ధ్వంసమైన మంచినీటి పైపులైన్లు పట్టించుకునే నాధుడు కరువయ్యాడు మేడిపండు చూడ మేలిమై ఉండు పొట్ట విప్పి చూడ పురుగులు అన్నట్లు పైకి మండలం సుందరీకరణతో డెవలప్ అవుతుంది అంటున్నారు తప్ప మండలం లోపలి కాలనీ ప్రజలు మంచినీరు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించబోతున్నా మని చిరు వ్యాపారుల సంబంధించిన వారి షాపులను తీసివే యడంతో వారు రోజువారి సంపాదన మీద ఆధారపడే కుటుంబం కావున కుటుంబం గడవడానికి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు కావున తక్షణమే రవాణా శాఖ బిసి మంత్రివర్యులు హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే చర్యలు తీసుకుని త్వరగా పనులు పూర్తిచేయాలని లేకపోతే మండలంలో బిజెపి ఆధ్వర్యంలో మా కార్యాచరణ ముందుకు సాగుతుందని అలాగే ట్రిబుల్ ఐటీ వచ్చిందని జిల్లా కలెక్టర్ కూడా ఎల్కతుర్తి మండలంలో భూమి కోసం అన్ని ఏర్పాట్లు అవుతున్నాయని చెప్పి తీరా ఇప్పుడు దాని ఉసే లేదు మరి ఆ ట్రిపుల్ ఐటీ ని మండలం నుండి ఎక్కడికి పంపిస్తున్నారు ఒకవేళ వేరే చోటికి మార్పు చేస్తే మండల ప్రజల విద్యార్థి విద్యార్థినుల ఉసురు మీకు కచ్చితంగా తగులుతుంది నిరుద్యోగ యువతీ యువకులు ఏదైనా చిన్న వ్యాపారం చేసుకుందామని అప్లై చేసుకున్నటువంటి రాజీవ్ యువ వికాసం ఏమైనట్టు వారి ఆశలు అడి ఆశలు అయినట్టేనా రైతుబంధు సరే భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటిరి మరి ఆత్మీయ భరోసా ఏమైనట్టు అప్పుడు ఇందిరమ్మ పేరుతో భూమిలేని నిరుపేదలకు ఇచ్చినటువంటి అసైన్డ్ భూములను కూడా వారికి కాకుండా చేస్తున్నారు ఇక భూభారతి వస్తుంది అందరికీ భూసవరణలతో న్యాయం జరుగుతుంది అని చెప్పడం కాదు భూమిలేని నిరుపేదల భూములు వారికి అప్పగించి వారి పేరు మీద చేసే దమ్ముందా లేకుంటే భూభారతి ద్వారా సమస్యలు తీర్చుతాం అని చెప్పడం సుద్ధ దండగ పైరవీలకే పరిమితమైన అధికారంలో ఉన్నటువంటి మండల నాయకులారా మీరు పైరవీలు మాని ప్రజా పాలన ద్వారా లబ్ధి పొందే ఫలాలను ప్రతి ఒక్క నిరుపేద ప్రజలకు అందజేసేలా చూడండి లేకపోతే అధికార పార్టీ బిస్కెట్ కాదు చాయిలో ముంచిన బిస్కట్ అవుతుంది జాగ్రత్త మాకు మండల భారతీయ జనతా పార్టీకి పని ఏమైనా ఉంది అంటే నిలదీసి అడగడమే ఇక షురూ అయింది సుమీ స్థానిక ఎన్నికల్లో ఇచ్చి పడేసుడే గ్రామగ్రామాన కాషాయ జండా దింపుడే అని ఈ సందర్భంగా తెలియజేశాడు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడెపు శ్రీ వర్ధన్ కోడం రమేష్ మాజీ సర్పంచ్ కుడుతాడి రాజు సుకినే సుధాకర్ శ్యాంసింగ్ సల్పాల కిరణ్ దేవా రావు మంతుర్తి తిరుపతి బొక్కలపాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



# వార్షిక తనిఖీల్లో భాగంగా ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

సస్పెక్ట్ యొక్క ప్రతి కదలికలపై నిఘ ఉంచాలి.నేరాల తగ్గుదలకు పెట్రోలింగు విజిబుల్ పోలీసింగ్ పెంచాలి బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి. అన్ని ప్రార్ధన స్థలాలలో, దేవాలయం, బ్యాంకులో సీసీ కెమెరాలు తప్పనిసరి. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ని ప్రారంభించిన జిల్లా ఎస్పి నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని కామారెడ్డి జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్అన్నారు. ఈ రోజు ఎల్లారెడ్డి పోలీస్టేషన్ ను " వార్షిక తనిఖీలలో " భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ గారు సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో మాట్లాడడం జరిగింది. సిబ్బంది అన్ని విషయాల గురించి తెలియజేశారు. ఎస్పీ గారు ఎస్ఐ సిఐ డిఎస్పి గార్లకు తెలియజేసిన విషయాలు సిబ్బందికి అందరికి తెలిశాయా లేదా అని పరిశీలించినారు. అనతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ని ప్రారంభించడం జరిగింది. పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎల్లారెడ్డి ఎస్పై మహేష్ ని అడిగి తెలుసుకున్నారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్ తనకు కేటాయించిన గ్రామాన్ని తరచూ సందర్శించి, గ్రామ పరిస్థితులపై పూర్తి సమాచారం సేకరించాలి మరియు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని



సూచించారు. పోలీస్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దారెడ్డి గ్రామంలో 12 కమ్యూనిటీ సీసీ కెమెరాలు జిల్లా ఎస్పీ స్వయంగా ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీ యస్. శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం- ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో ఏ గడపకు వెళ్లిన ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొవ్వూరు మండలం తోగుమ్మి గ్రామంలో ఉప్పులూరు వీర వెంకట సత్య నారాయణ ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. కరపత్రం అందజేశారు వారి సమస్యలు అడిగి తెలుసు కుని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్లు పై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టి గూటి వెంకటేశ్వరరావు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని,బిక్కిన ఫణీంద్ర , గ్రామ కమిటీ పార్టీ మాజీఅధ్యక్షులు బోనేటి బాబురావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దినాల సత్యనారాయణ, ఆ%శీ%బోతు రాజేష్, వద్దనపు మోహన్ రావు, కప్పల



రమణ, సుంకువల్లి హనుమంతు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధి నగర్ అంగన్వాడీ సెంటర్ల లో తల్లిపాలు వారోత్సవం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం గాంధి నగర్ లో ఐసీడీఏస్ సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ టీచర్ పర్యవేక్షణలో జరిగిన తల్లిపాలు వారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలోని తల్లులు పాలిచ్చే స్త్రీలు తల్లి పాల ప్రాముఖ్యతను చెప్పడం రోగనిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉంటుంది శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు అంగన్‌వాడీ టీచర్ సరస్వతి ఆశావర్కర్ ఆయా స్వప్న తల్లులు గర్భిణీ స్త్రీలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## పెద్దమ్మతల్లి చల్లని చూపు ప్రజలందిపై ఉండాలి

### పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్న టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 02**

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయాన్ని శనివారం రోజు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ అమ్మవారినీ దర్శించుకున్నాక హింగే భాస్కర్ మాట్లాడుతూ పవిత్ర మైనటువంటి శ్రావణమాసంలో పెద్దమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తూ అమ్మవారి అనుగ్రహం ప్రజలందరి మీద ఉండాలని రైతులందరూ సంతోషంగా ఉండే విధంగా అమ్మవారి చల్లని చూపు ఉంటుందని రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని పాడి పశువులు అభివృద్ధి సంపూర్ణంగా జరుగుతుందని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లుతారని అమ్మవారి పైన సంపూర్ణ విశ్వాసంతో భక్తి శ్రద్ధలతో వేడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పులింటి సుధాకర్ సంపత్ వెంకటస్వామి శ్రీనివాస్ గోషిక నాగరాజ్ తిరుపతి రవి పులింటి రాములు జి కుమార్ పెండ్యాల కొమురయ్య అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## భగవంతరావునగర్ 27 వార్డ్ లో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

### సీడిఏంఏ ప్రిన్సిపాల్ సెక్రటరీ పద్మజ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మున్సిపల్ పరిధి భగవంతరావునగర్ 27 వార్డ్ లో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన్నారు మహిళలు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించుకొని రోడ్డుపై చెత్తను వేయకూడదని దానివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని భగవంతరావునగర్ వార్డు ప్రజలకు మహిళలకు పద్మజ అవగాహన కల్పించారు ఇక్కడ మున్సిపల్ పారిశుద్ధ ఇన్స్పెక్టర్ సుకుమార్ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ 27వ వార్డు ఆఫీసర్ దేవంద్ర అంగన్వాడి టీచర్ భారతి వార్డ్ ఆర్పి విజయలక్ష్మి మున్సిపల్ వార్డ్ జవాన్ మహేష్ వాటర్ మాన్ మున్సిపల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన..

## అతి వేగంతో ట్రాక్టర్లు నడిపితే చర్యలు తప్పవు

### వేములవాడ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ట్రాక్టర్ ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రిడ్జిపై నుండి అతి వేగంతో వెళ్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు ట్రాక్టర్ యజమానులు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని మైనర్లతో వాహనాలు నడిపించవద్దని తెలిపారు ఫిట్ నేస్ లేని వాహనాలు వినియోగించవద్దని వాహన ధ్రువీకరణ పత్రాలు ఇన్సూరెన్స్ ఉంచుకోవాలన్నారు లేనియెడల చట్ట రీత్యా చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ సముద్రల రాజు హెచ్చరించారు.



# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోమ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.

# దూసుకుపోతున్న సైయారా మూవీ

## సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి




అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.



# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది

## కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు- , ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు- ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు.ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించు కున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు



71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.